

డీఎస్పీ జయసూర్య మంచి అధికారి.. పవన్‌కు ఎవరేం చెప్పారో

AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య

సంచలన దినపత్రిక



మత విద్వేషాలతో లబ్ధి పొందాలని బీజేపీ పన్నాగం

సంపుటి : 03 సంచిక : 250 చీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజీలు : 08, గురువారం 23-10-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## భారత్ ఇక రష్యా నుంచి పెద్దగా ఆయిల్ కొనదు

రష్యా నుంచి భారత్ ఆయిల్ దిగుమతులు తగ్గించుకుంటోందన్న ట్రంప్

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగియాలని మోదీ కూడా కోరుకుంటున్నారన్న అధ్యక్షుడు

ట్రంప్ వ్యాఖ్యలపై ఇంకా స్పందించని భారత ప్రభుత్వం



రష్యా నుంచి చమురు కొనుగోలు విషయంలో భారత్ కీలక నిర్ణయం తీసుకుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో



## రెచ్చగొడితే మూల్యం తప్పదు..

పాకిస్తాన్-ఆఫ్ఘనిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ దాయాది దేశానికి మరో ఎదురుదెబ్బ తగిలింది.

భారత్-ఆఫ్ఘన్ బంధంపై విమర్శలు చేస్తున్న పాకిస్తాన్‌కు ఆఫ్ఘనిస్తాన్ రక్షణమంత్రి మవ్లావీ మొహమ్మద్ యాకూబ్ ముజాహిద్ స్ట్రాంగ్ కౌంటరిచ్చారు.

పాకిస్తాన్-ఆఫ్ఘనిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ దాయాది దేశానికి మరో ఎదురుదెబ్బ తగిలింది. భారత్-ఆఫ్ఘన్ బంధంపై విమర్శలు చేస్తున్న పాకిస్తాన్‌కు ఆఫ్ఘనిస్తాన్ రక్షణమంత్రి మవ్లావీ మొహమ్మద్ యాకూబ్ ముజాహిద్ స్ట్రాంగ్ కౌంటరిచ్చారు. మిగతా 2లో

### మంత్రుల మధ్య సమన్వయం ఉంటే

## మీకు ఎందుకు బాధ

**ఆత్మగౌరవం కోసం పోరాటం చేసిన విప్లవ యోధుడు కొమురం భీమ్**

పవన్ కల్యాణ్ ఆదేశాలిస్తే తప్పేంటి

బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం కారణంగా రానున్న 12 గంటల్లో వాయుగుండం బలపడనుంది.

ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం హై అలర్ట్ ప్రకటించింది.



బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం కారణంగా రానున్న 12 గంటల్లో వాయుగుండం బలపడనుంది. ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం హై అలర్ట్ ప్రకటించింది.దక్షిణ కోస్తా, రాయలసీమలో అతిభారీ వర్షాల మిగతా 2లో

### మెడికల్ కాలేజీలను ఎవరికి

## దోచి పెట్టాలో రెడీ చేశారు

**అబద్ధాలు చెప్పి దబాయించడం చంద్రబాబు అలవాటే.**

ఏపీలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసనలకు వైఎస్సార్‌సీపీ సిద్ధమైంది.

ఇందులో భాగంగా ఈనెల 28న అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో ధర్నాలు చేపట్టాలని నిర్ణయించింది. మిగతా 2లో



### ఎర్రవల్లి ఫామ్ హౌజ్ లో కేసీఆర్ తో కేటీఆర్, హరీష్ రావు కీలక భేటీ



- జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎర్రవల్లి ఫామ్ హౌస్ లో పార్టీ నేతలతో భేటీ అయ్యారు.
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాజీ మంత్రి హరీశ్ రావుతో సమావేశం అయ్యారు.
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచార వ్యూహాలు, రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాలపై చర్చిస్తున్నట్లు సమాచారం.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎర్రవల్లి ఫామ్ హౌస్ లో పార్టీ నేతలతో మిగతా 2లో

### బీహార్‌కు పైసలిస్తారు..

## విద్యార్థులకు లేవా?

ఖబడ్దార్ మంత్రులను రోడ్లపై తిరగనివ్వం..
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్రమంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.
ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని అడిగితే విజిలెన్స్ దాడులంటూ బ్లాక్‌మెయిల్ చేస్తారా అని మండిపడ్డారు.
బకాయిలు చెల్లించకుండా ప్రభుత్వం విద్యార్థుల, యాజమాన్యాల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతోంది అని విమర్శలు చేశారు.



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్రమంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని అడిగితే విజిలెన్స్ దాడులంటూ బ్లాక్‌మెయిల్ చేస్తారా అని మండిపడ్డారు. మిగతా 2లో

మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలల పై మంత్రి పొన్నం ప్రభాకర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

గురుకుల పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలన్నారు.

పాఠశాలలు, కళాశాలల్లో వంద శాతం ఫలితాలు సాధించేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.

ప్రధాన ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయుడు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు

సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.

ఆదివారాలు ఇతర సెలవు దినాల్లో విద్యార్థులకు మరింత భద్రత రక్షణ కు ప్రిన్సిపల్ లు స్వయంగా విధులు పర్యవేక్షించాలన్నారు.

ప్రజా ప్రతినిధులు, ప్రాంతీయ సమన్వయ అధికారులు పాఠశాలలు, కళాశాలలు ఆకస్మిక తనిఖీలు చేయాలని సూచించారు.

విద్యార్థుల క్రమశిక్షణ పై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలన్నారు. నిర్దేశిత ఆహార మెనూ ను కచ్చితంగా అమలు చేయాలన్నారు.

## నిర్లక్ష్యాన్ని సహించం

**రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం**

**నిర్లక్ష్యం జరిగితే కఠిన చర్యలు తప్పవు**

**వరుస సంఘటనల పై ప్రభుత్వం సీరియస్ గా ఉంది**

**రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం**

ప్రజా ప్రతినిధులు, ప్రాంతీయ సమన్వయ అధికారులు పాఠశాలలు, కళాశాలలు ఆకస్మిక తనిఖీలు చేయాలని సూచించారు. విద్యార్థుల క్రమశిక్షణ పై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలన్నారు. నిర్దేశిత ఆహార మెనూ ను కచ్చితంగా అమలు చేయాలన్నారు. పాఠశాల ప్రాంగణం క్రమం తప్పకూడా శుభ్రపరచాలన్నారు. వాష్ రూమ్ తలుపులు, కిటికీ మెష్ లు ఏర్పాటు చేయాలన్నారు.



గురుకులాల్లో జరిగిన వరుస సంఘటనల పై ప్రభుత్వం సీరియస్ గా ఉంది.. నిర్లక్ష్యం జరిగితే కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలల పై మంత్రి పొన్నం ప్రభాకర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గురుకుల పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో వంద శాతం ఫలితాలు సాధించేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.ప్రధాన ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయుడు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా మిగతా 2లో

### ఉగ్రవాదంపై కలిసి పోరాడదాం



ప్రధాని మోదీతో ఫోన్‌లో మాట్లాడానన్న అమెరికా అధ్యక్షుడు

రష్యా నుంచి చమురు కొనుగోళ్లు తగ్గిస్తామని మోదీ హామీ ఇచ్చారని వెల్లడి

భారత్-పాక్ యుద్ధాన్ని ఆపింది తానేనని మరోసారి వ్యాఖ్య

ఉగ్రవాదంపై పోరాటమే ముఖ్యమన్న ప్రధాని మోదీ

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన కొన్ని వ్యాఖ్యలు ఇప్పుడు మిగతా 2లో

### చంద్రబాబు అంటేనే కాపీ కొట్టడం



- చంద్రబాబు అప్పులు చేసి అభూత కల్పనపై ఖర్చు పెడుతున్నారు అంటూ ఘాటు విమర్శలు చేశారు వైఎస్సార్‌సీపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు.
- వైఎస్ జగన్ చేసిన పనులను చూసి కాపీ కొట్టడమే చంద్రబాబుకు తెలిసిన విద్య అని ఎద్దేవా చేశారు.
- రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత పెరిగింది అంటూ వ్యాఖ్యలు చేశారు మిగతా 2లో

నైపుణ్యాభివృద్ధికి ఏపీఎస్ఎస్‌డీసీతో కలిసి పనిచేయాలని విజ్ఞప్తి

పరిశోధన, విద్యార్థుల మార్పిడి కార్యక్రమాలపై ప్రధాన దృష్టి

ఆస్ట్రేలియాలోని గ్రిఫిత్ యూనివర్సిటీ ప్రతినిధులతో మంత్రి లోకేశ్ భేటీ

ఏపీలో యూనివర్సిటీ ఇండియా సెంటర్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదన

ఏపీలో ఏఐ ఆధారిత స్మార్ట్ ఫార్మింగ్ కు సహకారం అందించాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ వెస్ట్రన్ సిడ్నీ యూనివర్సిటీ పరిశోధకులను కోరారు.

ఈ మేరకు యూనివర్సిటీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ లు, అగ్రికల్చరల్ టెక్నాలజీ పరిశోధకులతో బుధవారం భేటీ అయ్యారు.

ఏఐ ఆధారిత వ్యవసాయ హబ్ ల ఏర్పాటు ని ద్వారా ఏపీలో వ్యవసాయ ఆధునీకరణకు సహకరించాలన్నారు.

వాతావరణ మార్పులను తట్టుకోగలిగే పంటలు, ప్రెసిషన్ ఫార్మింగ్ లో నైపుణ్యాలను ఆచార్య ఎన్.జి.రంగ వ్యవసాయ విశ్వవిద్యాలయంతో కలిసి పంచుకోవాలన్నారు.

ఏపీ విద్యార్థులకు ప్రపంచస్థాయి విద్యావకాశాలు కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది.

### ఏపీలో గ్రిఫిత్

## యూనివర్సిటీ హబ్

**స్మార్ట్ ఫార్మింగ్ కు సహకారం అందించండి**

**ఏపీ వర్సిటీలతో డ్యూయల్ డిగ్రీ ప్రోగ్రామ్‌లపై కీలక చర్చ**



ఏపీ విద్యార్థులకు ప్రపంచస్థాయి విద్యావకాశాలు కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఆస్ట్రేలియాలోని ప్రఖ్యాత గ్రిఫిత్ విశ్వవిద్యాలయంతో భాగస్వామ్యం కుదుర్చుకునేందుకు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చొరవ తీసుకున్నారు.

ఏపీలో ఏఐ ఆధారిత స్మార్ట్ ఫార్మింగ్ కు సహకారం అందించాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ వెస్ట్రన్ మిగతా 2లో

### దస్తగిరిని చైతన్యరెడ్డి బెదిరించడం చూశాను



- ఈ ఘటనపై కర్నూలు ఎస్పీకి వాంగ్మూలం ఇచ్చినట్లు వెల్లడి
- గతేడాది నవంబర్ 28న ఘటన జరిగిందని స్పష్టీకరణ
- మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరిని... ఈ కేసు నిందితుల్లో ఒకరైన శివశంకర్ రెడ్డి కుమారుడు చైతన్య రెడ్డి జైలులోనే బెదిరించారని, ఈ ఘటనను తాను ప్రత్యక్షంగా చూశానని పులివెందుల టీడీపీ ఇన్‌ఛార్జ్ బీటెక్ రవి సంచలన వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో

## భారత్ ఇక రష్యా నుంచి పెద్దగా ఆయిల్ కొనదు

భారత్ ఇకపై రష్యా నుంచి పెద్ద ఎత్తున ఆయిల్ కొనుగోలు చేయబోదని పేర్కొన్నారు. వైట్‌హౌస్‌లో దీపావళి వేడుకల సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీతో తాను ఫోన్‌లో మాట్లాడానని, ఈ సంభాషణ ఆధారంగానే ఈ విషయం చెబుతున్నానని స్పష్టం చేశారు. "ఈ రోజు నేను ప్రధాని మోదీతో మాట్లాడాను. మా మధ్య మంచి సంబంధాలు ఉన్నాయి. వారు రష్యా నుంచి పెద్దగా ఆయిల్ కొనబోరు. రష్యా–ఉక్రెయిన్ మధ్య యుద్ధం ముగియాలని నేను ఎంతగా కోరుకుంటున్నానో, ఆయన కూడా అంతే కోరుకుంటున్నారు. వారు ఇప్పటికే దిగుమతులను బాగా తగ్గించారు, భవిష్యత్తులోనూ తగ్గింపును కొనసాగిస్తారు" అని ట్రంప్ వివరించారు.అయితే, ట్రంప్ తాజా వ్యాఖ్యలపై భారత ప్రభుత్వం ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. ట్రంప్ ఫోన్ కాల్ చేసినందుకు బుధవారం ప్రధాని మోదీ ధన్యవాదాలు తెలుపుతూ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. గతంలో ట్రంప్ ఇలాంటి వ్యాఖ్యలు చేసినప్పుడు మాత్రం న్యూఢిల్లీ వాటిని తోసిపుచ్చింది.

## రెచ్చగొడితే మూల్యం తప్పదు..

భారత్‌తో తమ బంధం తమ స్వతంత్ర నిర్ణయమని, ఈ విషయంలో పాకిస్థాన్ వాదన అసంబద్ధమైనదని అంటూ వ్యాఖ్యలు చేశారు. దీంతో, దాయాది పాక్‌కు భారీ షాక్ తగిలినట్టు అయ్యింది.ఇటీవలి కాలంలో పాకిస్థాన్–ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దుల్లో ఉద్రిక్తతలకు కారణం భారత్ అంటూ పాకిస్థాన్ ఆరోపిస్తోంది. భారత్ వల్లే ఆఫ్ఘనిస్థాన్ దాడులు చేస్తోందనే వాదనపై తాజాగా ఆఫ్ఘనిస్థాన్ రక్షణ మంత్రి మౌలావి మొహమ్మద్ యాకూబ్ ముజాహిద్ స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాకిస్థాన్ వ్యాఖ్యలు నిరాధారం.. అశాస్త్రీయమైనది. పాక్ ఆరోపణలు ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదు. ఆఫ్ఘనిస్థాన్ స్వతంత్ర దేశంగా భారత్‌తో సంబంధాలను కొనసాగిస్తుంది. అదే సమయంలో పాకిస్థాన్‌తో మంచి సంబంధాలను కూడా కోరుకుంటుంది.ఆఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు ఎవరికీ ఉపయోగపడవు. మా విధానంలో ఆఫ్ఘన్ భూభాగాన్ని ఇతర దేశాలకు వ్యతిరేకంగా ఉపయోగించడం ఎప్పుడూ ఉండదు. పాకిస్థాన్ దోహా ఒప్పందాన్ని గౌరవించడంలో విఫలమైతే మళ్లీ సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. ఒకవేళ పాకిస్థాన్ దాడులు జరిపితే ఆఫ్ఘనిస్థాన్ తన భూభాగాన్ని ధైర్యంగా రక్షించుకుంటుంది అని హెచ్చరికలు జారీ చేశారు.

## ఎర్రవల్లి ఫామ్ హౌజ్ లో కేసీఆర్ తో కేటీఆర్, హరీష్ రావు కీలక భేటీ

భేటీ అయ్యారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాజీ మంత్రి హరీశ్ రావుతో సమావేశం అయ్యారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచార వ్యూహాలు, రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాలపై చర్చిస్తున్నట్లు సమాచారం. జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ పార్టీ ఇన్ చార్జిలతో కేసీఆర్ సమావేశం కాబోతున్నారు. ఈ నేపథ్యంలో ప్రచార వ్యూహాలపై ఇంచార్జీలకు చేయాల్సిన దిశానిర్దేశంపై కేటీఆర్ కు అధినేత కీలక సూచనలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల అంశం కూడా ఈ భేటీలో చర్చకు రాబోతున్నట్లు సమాచారం. కాగా, జూబ్లీహిల్స్ ఉప పోల్ బీఆర్ఎస్ స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో కేసీఆర్ పేరు కూడా ఉంది. దీంతో ఆయన ప్రచారానికి వస్తారా లేదా అనే ఉత్కంఠ గులాబీ పార్టీలో నెలకొంది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రచారం, ఎన్నికల వ్యూహంపై చర్చిస్తున్నట్లు సమాచారం.

## ఉగ్రవాదంపై కలిసి పోరాడదాం

అంతర్జాతీయంగా చర్చనీయాంశంగా మారాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీతో తాను ఫోన్‌లో మాట్లాడానని, పలు కీలక అంశాలపై ఆయన హామీ ఇచ్చారని ట్రంప్ ప్రకటించగా, అలాంటి ఫోన్ కాల్ ఏదీ జరగలేదని భారత ప్రభుత్వం స్పష్టం చేయడంతో గందరగోళం నెలకొంది.వైట్‌హౌస్‌లో జరిగిన దీపావళి వేడుకల సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ, "నేను ఈరోజే మీ ప్రధానమంత్రితో మాట్లాడాను. మా మధ్య గొప్ప సంభాషణ జరిగింది. వాణిజ్యంతో పాటు అనేక విషయాలు చర్చించాం" అని విలేకరులతో అన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లను భారత్ గణనీయంగా తగ్గిస్తుందని మోదీ తనకు హామీ ఇచ్చారని ట్రంప్ పునరుద్ఘాటించారు. అంతేకాకుండా, గతంలో భారత్–పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని తాను ఆపగలిగానని మరోసారి వ్యాఖ్యానించారు.అయితే, ట్రంప్ చేసిన ఈ ప్రకటనలను భారత ప్రభుత్వం తోసిపుచ్చింది. ప్రధాని మోదీకి, ట్రంప్‌కు మధ్య జరిగిన దీపావళి ఫోన్ సంభాషణలో ఇలాంటి అంశం ప్రస్తావనకు రాలేదని స్పష్టం చేసింది. ఇంధన దిగుమతులపై భారత్ తన ప్రయోజనాలను కాపాడుకుంటుందని, వినియోగదారుల ప్రయోజనాలే తమకు ముఖ్యమని పరోక్షంగా ఓ ప్రకటన విడుదల చేసింది.

## దస్తగిరిని చైతన్యరెడ్డి బెదిరించడం చూశాను

మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరిని... ఈ కేసు నిందితుల్లో ఒకరైన శివశంకర్ రెడ్డి కుమారుడు చైతన్య రెడ్డి జైలులోనే బెదిరించారని, ఈ ఘటనను తాను ప్రత్యక్షంగా చూశానని పులివెందుల టీడీపీ ఇన్‌ఛార్జ్ బీటెక్ రవి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ బెదిరింపుల కేసుకు సంబంధించి ఆయన తన వాంగ్మూలాన్ని పోలీసులకు అందజేశారు.ఈ ఘటనపై విచారణ చేపట్టిన కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఈరోజు కడప జైలును సందర్శించారు. దస్తగిరిని బెదిరించిన సమయంలో వేరే కేసులో బీటెక్ రవి కూడా అదే జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఈ నేపథ్యంలో, సాక్షిగా ఉన్న రవిని ఎస్పీ విచారించి, ఆయన వాంగ్మూలాన్ని నమోదు చేసుకున్నారు. విచారణ ముగిసిన అనంతరం బీటెక్ రవి మీడియాతో మాట్లాడారు."పోలీసులు విచారణకు పిలవడంతో హాజరై, కర్నూలు ఎస్పీకి నా వాంగ్మూలం ఇచ్చాను. 2023 నవంబర్ 28న దస్తగిరి ఉంటున్న బ్యారక్‌లోకి చైతన్య రెడ్డి వెళ్లడం నేను స్పష్టంగా చూశాను. నా బ్యారక్ సరిగ్గా దానికి ఎదురుగానే ఉంది" అని బీటెక్ రవి తెలిపారు."వివేకా హత్య కేసులో అప్రూవర్‌గా ఉన్న వ్యక్తి బ్యారక్‌లోకి నిందితుడి కుమారుడిని ఎలా అనుమతిస్తారని ఆరోజే జైలు అధికారి ప్రకాశ్‌ను ప్రశ్నించాను. కానీ, అధికారులు నా మాటలను ఏమాత్రం పట్టించుకోలేదు. ఆరోజు ఏం జరిగిందనేది ఎస్పీకి కూలంకషంగా వివరించాను. జైలుకు వచ్చి మరీ దస్తగిరిని బెదిరించడం వెనుక పెద్ద కుట్ర ఉందని నేను భావిస్తున్నాను" అని ఆయన అనుమానం వ్యక్తం చేశారు.

## చంద్రబాబు అంటేనే కాపీ కొట్టడం

చంద్రబాబు అప్పులు చేసి అభూత కల్పనపై ఖర్చు పెడుతున్నారు అంటూ ఘాటు విమర్శలు చేశారు వైఎస్సార్‌సీపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు. వైఎస్ జగన్ చేసిన పనులను చూసి కాపీ కొట్టడమే చంద్రబాబుకు తెలిసిన విద్య అని ఎద్దేవా చేశారు. అలాగే, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత పెరిగింది అంటూ వ్యాఖ్యలు చేశారు.మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా దేవీనగర్‌లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, డిప్యూటీ మేయర్ శైలజ రెడ్డి, కార్పొరేటర్ జానారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లాది విష్ణు మాట్లాడుతూ..'మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం. చంద్రబాబు అప్పులు చేసి అభూత కల్పనపై ఖర్చు పెడుతున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత పెరిగింది. చంద్రబాబు ఆరోగ్య శ్రీని నిర్వీర్యం చేశాడు . వైఎస్ జగన్ ఆరోగ్యశ్రీకి గ్రీన్ చానల్ అని పెట్టి ఎప్పటికప్పుడు బకాయిలు చెల్లించారు. ఆరోగ్య శ్రీ ఉద్యోగులు రోడ్డుపై నిరసనలకు దిగుతున్నారుప్రతి సందర్భంలో వైఎస్ జగన్ వ్యక్తిత్వాన్ని దెబ్బతీసే విధంగా కూటమి నేతలు విర్రవీగుతున్నారు.

### డీఎస్పీ జయసూర్య మంచి అధికారి.. పవన్‌కు ఎవరేం చెప్పారో

భీమవరం డీఎస్పీ జయసూర్య పై వచ్చిన ఆరోపణలపై విచారణ కొనసాగుతోంది. సివిల్ వివాదాల్లో కలుగజేసుకుంటున్నారని వచ్చిన ఫిర్యాదులపై ఎస్పీ నయీం అస్మీని డిప్యూటీ సీఎం పవన్ నివేదిక కోరిన విషయం తెలిసిందే.అయితే ఈ నేపథ్యంలో డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు కీలక వ్యాఖ్యలు చేశారు. భీమవరం డీఎస్పీ జయసూర్య ఓ మంచి అధికారి అని తెలిపారు. జయసూర్యపై పవన్‌కు ఎవరేం చెప్పారో తనకు తెలియదన్నారు. గోదావరి జిల్లాల్లో పేకాట ఆడటం అనేది సహజమన్నారు. 13 ముక్కలాట నేరం కాదని తెలిపారు. కానీ పేకాటపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపిందని చెప్పారు. కొంతకాలంగా భీమవరం చుట్టుపక్కల ప్రాంతాల్లో పేకాట లాంటి జూదాలు జరగడం లేదని రఘురామకృష్ణరాజు పేర్కొన్నారు.

## మత విద్వేషాలతో లబ్ధి పొందాలని బీజేపీ పన్నాగం

రాష్ట్రంలో మత విద్వేషాలను రెచ్చగొట్టి, సెంటిమెంట్ రాజేసి లబ్ధి పొందాలనేదే బీజేపీ నేతల పన్నాగమని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు.అసలు కేంద్ర మంత్రి హోదాలో ఉన్న బండి సంజయ్ ఏం మాట్లాడుతున్నాడో.. ఆయనకైనా అర్థం అవుతోందా అని ప్రశ్నించారు. ఇవాళ ఆయన తెలంగాణ జన సమితి పార్టీ కార్యాలయంలో ప్రొఫెసర్ కోదండరాం తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారు జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి టీజేఎస్ మద్దతుపై చర్చించారు. అనంతరం టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మతవాద శక్తులకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని బీజేపీ ని ఉద్దేశించి కామెంట్ చేశారు. ఇక మిత్ర పక్షాల విషయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటామని ఆయన స్పష్టం చేశారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో కోదండరాం పాత్ర చరిత్రలో నిలిచిపోయిందని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. నిస్వార్థంగా, నిజాయితీగా రాష్ట్ర సాధన కోసం ఆయన కృషి చేశారని కొనియాడారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన ఎలా గాడి తప్పిందో ప్రజలకు అన్ని విషయాలు తెలిసని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఆయన చేసిన సహకారం ఎప్పటికీ మర్చిపోలేమని పేర్కొన్నారు. ఉద్యోగ నియామక రూప కల్పనలో కోదండరాం సలహాలు సూచనలు విలువైనవని అన్నారు. ప్రజల ఆకాంక్షలు, ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతోందని తెలిపారు.

# నిర్లక్ష్యాన్ని సహించం

ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఆదివారాలు ఇతర సెలవు దినాల్లో విద్యార్థులకు మరింత భద్రత రక్షణ కు ప్రిన్సిపల్ లు స్వయంగా విధులు పర్యవేక్షించాలన్నారు. ప్రజా ప్రతినిధులు, ప్రాంతీయ సమన్వయ అధికారులు పాఠశాలలు, కళాశాలలు ఆకస్మిక తనిఖీలు చేయాలని సూచించారు. విద్యార్థుల క్రమశిక్షణ పై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలన్నారు. నిర్దేశిత ఆహార మెనూ ను కచ్చితంగా అమలు చేయాలన్నారు. పాఠశాల ప్రాంగణం క్రమం తప్పకూడా శుభ్రపరచాలన్నారు. వాష్ రూమ్ తలుపులు, కిటికీ మెష్ లు ఏర్పాటు చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో గురుకుల సెక్రటరీ సైదులు , అడిషనల్ సెక్రెటరీలు , అర్సివో లు , ప్రిన్సిపల్ లు తదితరులు పాల్గొన్నారు.రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం కొండాపూర్ సమీపంలోని గోమాత పత్తి మిల్లులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించి మాట్లాడారురైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. కాటన్ కార్పొరేషన్ 12 రాష్ట్రాల్లో టపాస్ కిసాన్ మొబైల్ యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో పత్తి అమ్మే సౌకర్యం కల్పించిందని పేర్కొన్నారు. పత్తికి క్వింటాల్‌కు రూ. 8100 మద్దతు ధరను ప్రభుత్వం నిర్ధారించిందని అన్నారు.మొక్కజొన్న, పత్తి, వడ్ల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతు ధరను పొందాలని పిలుపునిచ్చారు. సన్న వడ్లకు రూ. 500 బోనస్ అందిస్తున్నామని తెలిపారు. వడ్ల కొనుగోలు అనంతరం 48 గంటల్లో రైతుల ఖాతాల్లోనే డబ్బులు జమ అవుతాయని హామీ ఇచ్చారు. సిద్దిపేట నియోజకవర్గంలోని నంగునూరు మండలం నర్మేట్ గ్రామంలో ఫామ్ ఆయిల్ ఫ్యాక్టరీ ప్రారంభానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఆయిల్ పామ్, హార్టికల్చర్, సెరికల్చర్ రంగాలపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులు లాభదాయకమైన పంటలు సాగు చేసి అధిక దిగుబడితో పాటు మంచి లాభాలు పొందాలని ఆకాంక్షించారు. త్వరలో గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేసి పంట పొలాలకు నీరు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమవతి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, అధికారులు పాల్గొన్నారు. అనంతరం హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాంలో మార్క్‌ఫెడ్ సౌజన్యంతో విశాల సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో మక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు.

# ఏపీలో గ్రిఫిత్ యూనివర్సిటీ హబ్

సిడ్నీ యూనివర్సిటీ పరిశోధకులను కోరారు.ఈ మేరకు యూనివర్సిటీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ లు, అగ్రికల్చరల్ టెక్నాలజీ పరిశోధకులతో బుధవారం భేటీ అయ్యారు. ఏఐ ఆధారిత వ్యవసాయ హబ్ ల ఏర్పాటు ద్వారా ఏపీలో వ్యవసాయ ఆధునీకరణకు సహకరించాలన్నారు. వాతావరణ మార్పులను తట్టుకోగలిగే పంటలు, ప్రెసిషన్ ఫార్మింగ్ లో నైపుణ్యాలను ఆచార్య ఎన్.జి.రంగ వ్యవసాయ విశ్వవిద్యాలయంతో కలిసి పంచుకోవాలన్నారు. రైతులు, అగ్రి–ప్రొఫెషనల్స్ కు స్మార్ట్ ఫార్మింగ్ టెక్నిక్‌లు, అగ్రి–టెక్ ఇన్నోవేషన్లలో శిక్షణ ఇచ్చే సంయుక్త కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి వ్యవసాయ విధానాలు, స్థిరమైన అభివృద్ధి వ్యూహాలపై పరిశోధన ఆధారిత సూచనలు అందించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.ఏపీ విద్యార్థులకు ప్రపంచస్థాయి విద్యావకాశాలు కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఆస్ట్రేలియాలోని ప్రఖ్యాత గ్రిఫిత్ విశ్వవిద్యాలయంతో భాగస్వామ్యం కుదుర్చుకునేందుకు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చొరవ తీసుకున్నారు. ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న ఆయన, గోల్డ్ కోస్ట్ క్యాంపస్‌లో యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ (గ్లోబల్) మార్నీ వాట్సన్‌తో సమావేశమై కీలక ప్రతిపాదనలు చేశారు. ఏపీలో గ్రిఫిత్ యూనివర్సిటీ ఇండియా సెంటర్ లేదా హబ్‌ను ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, పబ్లిక్ పాలసీ, సస్టైనబిలిటీ, ఇన్నోవేషన్ వంటి రంగాల్లో గ్రిఫిత్ యూనివర్సిటీతో కలిసి పనిచేసేందుకు ఆసక్తిగా ఉన్నామని తెలిపారు. ఏపీలోని ప్రముఖ విశ్వవిద్యాలయాలైన ఎస్ఆర్ఎం–ఏపీ, ఆంధ్రా యూనివర్సిటీ, విట్–ఏపీ వంటి సంస్థలతో కలిసి డ్యూయల్–డిగ్రీ, ట్విన్నింగ్ ప్రోగ్రామ్‌లను అభివృద్ధి చేయాలని సూచించారు. సిలబస్ రూపకల్పన, నైపుణ్య ధ్రువీకరణ కోసం ఏపీఎస్ఎస్‌డీసీతో భాగస్వామ్యం కావాలని కోరారు. పునరుత్పాదక శక్తి, ప్రజారోగ్యం, నీటి నిర్వహణ వంటి అంశాలపై సంయుక్త పరిశోధన ప్రాజెక్టులు చేపట్టాలని ఆయన ప్రతిపాదించారు.అలాగే, ఏపీలో స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు ఏర్పాటు చేసిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌తో కలిసి పనిచేయాలని లోకేశ్ కోరారు. వచ్చే నెల 14, 15 తేదీల్లో రాష్ట్రంలో నిర్వహించనున్న పార్ట్నర్‌షిప్ సమ్మిట్ – 2025, గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫోరమ్ సమావేశాలకు హాజరుకావాలని మార్నీ వాట్సన్‌ను ఆయన ఆహ్వానించారు.అంతకుముందు మార్నీ వాట్సన్ తమ విశ్వవిద్యాలయం గురించి మంత్రి లోకేశ్‌కు వివరించారు. 1975లో స్థాపించిన గ్రిఫిత్ యూనివర్సిటీ, ప్రపంచంలోని అగ్రశ్రేణి పబ్లిక్ విశ్వవిద్యాలయాలలో ఒకటిగా నిలిచిందని తెలిపారు. తమ ఐదు క్యాంపస్‌లలో 50 వేల మందికి పైగా విద్యార్థులు చదువుతున్నారని, భారత్‌లో ఐఐటీ రూర్కీతో కలిసి ఇప్పటికే పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. మంత్రి లోకేశ్ ప్రతిపాదనలను పరిశీలిస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఏర్పాటు చేసినందుకు, హైదరాబాద్ మహానగరంలో కుమ్రం భీమ్ పేరిట ఆదివాసీ భవనాన్ని నిర్మించినందుకు గర్విస్తున్నామన్నారు. అస్తిత్వ పోరాటాలకు ప్రతీకగా నిలిచిన కుమ్రం భీమ్‌కు జోహార్లు తెలిపారు.ఆదివాసీ యోధుడు.. తిరుగుబాటు వీరుడు.. గోండు బెబ్బులి కుమ్రం (కొమురం) భీమ్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘన నివాళు లర్పించారు.ఆదివాసీ యోధుడు.. తిరుగుబాటు వీరుడు.. గోండు బెబ్బులి కుమ్రం (కొమురం) భీమ్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘన నివాళు లర్పించారు. బీఆర్ఎస్ హయాంలో, కేసీఆర్ నేతృత్వంలో కుమ్రం భీమ్ ఇచ్చిన జల్, జంగల్, జమీన్ నినాదమే స్ఫూర్తిగా పాలన అందించామని గుర్తుచేశారు. వారి ఆశయాల సాధన దిశగా పయనించామని తెలిపారు.ఎస్టీ గురుకులాలు, కాలేజీల సంఖ్య పెంచడం, అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ అందించడం, సీఎంఎస్టీఈఐ స్కీం ద్వారా గిరిజన బిడ్డలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడం.. కుమ్రం భీమ్ స్ఫూర్తిగా ఇలా ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ హయాంలో ఆసిఫాబాద్ జిల్లాకు కుమ్రం భీమ్ పేరు పెట్టుకున్నందుకు, జోడేఘాట్‌లో సుందరమైన స్మృతి వనాన్ని ఏర్పాటు చేసినందుకు, హైదరాబాద్ మహానగరంలో కుమ్రం భీమ్ పేరిట ఆదివాసీ భవనాన్ని నిర్మించినందుకు గర్విస్తున్నామన్నారు.

# మెడికల్ కాలేజీలను ఎవరికి దోచి పెట్టాలో రెడీ చేశారు

ఏపీలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసనలకు వైఎస్సార్‌సీపీ సిద్ధమైంది. ఇందులో భాగంగా ఈనెల 28న అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో ధర్నాలు చేపట్టాలని నిర్ణయించింది. ఈ మేరకు తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ నేతలు పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ స్టేట్ కో–ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, అరుణ్ కుమార్, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, కారుమూరి నాగేశ్వరరావు, చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. వైఎస్ జగన్ హయాంలో ఏడు మెడికల్ కాలేజీలు పూర్తి అయ్యాయి. అబద్ధాలు చెప్పి దబాయించడం చంద్రబాబు అలవాటే. మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణను అన్ని వర్గాల ప్రజలకు వ్యతిరేకిస్తున్నారు. వైఎస్ జగన్ ఒకేసారి 17 మెడికల్ కాలేజీలకు శంకుస్థాపన చేశారు. కోవిడ్ తర్వాత ఐదు మెడికల్ కాలేజీలు పూర్తి అయ్యాయి. కూటమి మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ఆపే వరకు వైఎస్సార్‌సీపీ పోరాటం చేస్తుంది. మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ దుర్మార్గ చర్య. దీనిపై ప్రజల్లో కూడా వ్యతిరేకత బాగా పెరిగింది. ప్రభుత్వం వెనక్కు తగ్గే వరకు పోరాటం చేస్తాం. ఇది రాజకీయాల కోసం కాదు, రాష్ట్ర భవిష్యత్తు కోసమే. ఈనెల 28న అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో నిరసన ర్యాలీలు చేస్తాం. ప్రజాస్వామ్య వాదులంతా హాజరు కావాలని కోరుకుంటున్నాం. ఇప్పటికే కోటి సంతకాల సేకరణ ఉదృతంగా జరుగుతోంది. ప్రజల అభిప్రాయాన్ని గవర్నర్ దృష్టికి తీసుకెళ్తాం. స్వచ్ఛందంగా ప్రజా సంఘాలు, మేధావులు ఈ పోరాటంలో పాల్గొంటున్నారు.అందులో భాగంగానే ఈనెల 28న అసెంబ్లీ నియోజకవర్గాలలో ర్యాలీలు చేయబోతున్నాం. తర్వాత నవంబర్ 12న జిల్లా కేంద్రాలలో కూడా ర్యాలీలు చేస్తాం. కోటి సంతకాలు పూర్తి చేసుకుని వాటిని నవంబర్ 23న జిల్లాలకు తరలిస్తాం. అనంతరం కేంద్ర కార్యాలయానికి వస్తాయి. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటీకరణను ఆపాలి. పేద, మధ్య తరగతి కుటుంబాలకు వైద్యం, వైద్య విద్యను అందించాలన్నది వైఎస్ జగన్ ఉద్దేశం. అందుకే 17 మెడికల్ కాలేజీలను తీసుకువచ్చారు. మెడికల్ కాలేజీల నిర్మాణాలు ఒక ప్రణాళిక ప్రకారం జరుగుతాయి. ఒక్కరోజులో ఏ కాలేజీ పూర్తి కాదు. ఎయిమ్స్ లాంటి సంస్థ పూర్తవటానికే తొమ్మిదేళ్లు పట్టింది.పులివెందుల కాలేజీ పూర్తయినా చంద్రబాబు సీట్లు రాకుండా అడ్డుకున్నారు. పాడేరు కాలేజీకి 50 సీట్లు చాలని మిగతావి రాకుండా అడ్డుకున్నారు. సంవత్సరానికి వెయ్యి కోట్లు చొప్పున నాలుగైదేళ్లు ఖర్చు చేస్తే కాలేజీలన్నీ అందుబాటులోకి వస్తాయి. పీపీపీ అంటే ప్రయివేటీకరణ కాదని చంద్రబాబు కొత్త భాష్యం చెప్తున్నారు. లాభాల కోసమే ప్రైవేటు వ్యక్తులు మెడికల్ కాలేజీలతో వ్యాపారం చేస్తారు. ఇప్పటికే ఎవరెవరికి ఏ కాలేజీని దోచి పెట్టాలో నిర్ణయం తీసుకున్నారు. ఇక పేద, మధ్య తరగతి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు తప్పవు. ఇలాంటి విధ్వంసాన్ని ఏపీలో ఎప్పుడూ చూడలేదు. కానీ, తన మీడియా పవర్‌తో ఎదుటి వారిపై విమర్శలు చేస్తున్నారు' అని అన్నారు.మన సైన్యం పాకిస్తాన్‌ను భయకంపితులను చేసిందన్నారు. వాయుసేన నైపుణ్యాలు, నావికాదళం ధైర్యసాహసాలు పొరుగుదేశానికి చుక్కలు చూపించాయని తెలిపారు. ప్రధాని మోదీ గోవా తీరంలో స్వదేశీ యుద్ధ విమాన వాహకనౌక 'ఐఎన్ఎస్ విక్రాంత్'పై నావికాదళంతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు.ఆయన సాయంత్రం ఇక్కడికి చేరుకున్నారు. రాత్రంతా ఐఎన్ఎస్ విక్రాంత్‌లోనే ఉన్నారు. ఉదయం యోగా చేశారు. నావికా దళం జవాన్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. సాంస్కృతిక కార్యక్రమాన్ని వీక్షించారు. నేవీ అధికారులు, సిబ్బంది దేశభక్తి గీతాలు ఆలపించారు. ఆపరేషన్ సిందూర్‌లో సైనిక దళాల విజయానికి గుర్తుగా ప్రత్యేకంగా రాసిన పాటను సైతం వారు ఆలపించారు. నేవీ సిబ్బందికి ప్రధాని మోదీ మిఠాయిలు తినిపించారు. విందు భోజనం చేశారు. పగటిపూట, రాత్రిపూట ఐఎంఐ%–%27 యుద్ధ విమానాల టేకాఫ్, ల్యాండింగ్‌ను స్వయంగా తిలకించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశీయంగా నిర్మించుకున్న ఐఎన్ఎస్ విక్రాంత్ నౌక ఆత్మనిర్భర్ భారత్‌కు శక్తివంతమైన ప్రతీక అని అభివర్ణించారు. ఈ నౌకను మన నావికాదళానికి అప్పగించడం ద్వారా వలసవాద పాలన నాటి ఆనవాళ్లను వదిలించుకున్నామని చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌లో ఐఎన్ఎస్ విక్రాంత్ పాకిస్తాన్‌కు నిద్రలేని రాత్రుళ్లు మిగిల్చిందని అన్నారు. శత్రువును కాళ్లబేరానికి తీసుకొచ్చిందని కొనియాడారు.

# మంత్రుల మధ్య సమన్వయం ఉంటే మీకు ఎందుకు బాధ

నేపథ్యంలో విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులతో రాష్ట్ర హోం మంత్రి అనిత భేటీ అయ్యారు. సహాయక చర్యలకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, పోలీసు, ఫైర్ సిబ్బంది సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. జిల్లాల్లో కంట్రోల్ రూమ్స్ 24 గంటలు అలర్టుగా ఉంచాలన్నారు. వాతావరణ పరిస్థితులపై ప్రజలకు ఎప్పటికప్పుడు హెచ్చరిక మెసేజ్లు పంపాలని అధికారులకు సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకూడదని కోరారు. సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 18004250101 నెంబర్లలో సంప్రదించాలన్నారు.భీమవరం డీఎస్పీ జయసూర్య వ్యవహారంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ జోక్యం చేసుకుని, డీజీపీని నివేదిక కోరడం ఏపీ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. హోంమంత్రి శాఖలో పవన్ కల్యాణ్ తలదూర్చడమేంటని చర్చ మొదలైంది. ఈ నేపథ్యంలో హోంమంత్రి వంగలపూడి అనిత స్పందించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలిస్తే తప్పేంటని ప్రశ్నించారు.భీమవరం పోలీస్ సబ్ డివిజన్‌లో డీఎస్పీ జయసూర్య ప్రవర్తనపై పలు ఫిర్యాదులు రావడంతో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాన్ స్వయంగా ఆరా తీశారు. దీనిపై పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడారు. డీఎస్పీ పేకాట శిబిరాలు ప్రోత్సహించడంతో పాటు, సివిల్ వివాదాల్లో జోక్యం చేసుకుంటున్నారనే ఆరోపణలపై నివేదిక ఇవ్వాలని డీజీపీని కోరారు. పవన్ కల్యాణ్ జోక్యంతో ఇది రాజకీయ దుమారం లేపింది. ఈ నేపథ్యంలో హోంమంత్రి వంగలపూడి అనిత స్పందిస్తూ.. మంత్రుల మధ్య సమన్వయం ఉంటే మీకు ఎందుకు బాధ అవుతుందని ప్రశ్నించారు. ఇతర శాఖల అంశాలు నా దృష్టికి వస్తే నేను సంబంధిత మంత్రికి తెలుపుతాను.. అలాగే పవన్ కల్యాణ్ కూడా డీఎస్పీ వ్యవహారాన్ని నా దృష్టికి తీసుకొచ్చారని క్లారిటీ ఇచ్చారు. ప్రభుత్వంలో ప్రతి శాఖ పరస్పర సహకారంతో పనిచేయాలని అన్నారు.మంత్రులు తమ పరిధిలోని సమస్యలను గుర్తించి, తగిన విధంగ సూచనలు ఇవ్వడం తప్పు కాదని వంగలపూడి అనిత తెలిపారు. ప్రజల ఫిర్యాదులపై స్పందించడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. మంత్రులమంతా సమన్వయంతో పనిచేస్తున్నామని తెలిపారు. దీనిని రాజకీయం చేయడం సరికాదని హితవు పలికారు. తమ మధ్య ఎలాంటి ఇగోలు లేవని వంగలపూడి అనిత తెలిపారు. డీఎస్పీ జయసూర్యకు సంబంధించిన నివేదిక ఉందని.. తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.నెల్లూరు జిల్లా కందుకూరులో జరిగిన తిరుమలశెట్టి లక్ష్మీనాయుడు హత్యపై కూడా హోంమంత్రి వంగలపూడి అనిత స్పందించారు. దురదృష్టవశాత్తూ జరిగిన ఘటనల్ని రాజకీయ లబ్ధికోసం వాడుకోవాలనుకునేవారు.. దానిని ముందుకు తీసుకెళ్లలేరని అన్నారు. కులాల మధ్య చిచ్చుపెట్టే కుట్రలను ఉపేక్షించబోమని హెచ్చరించారు. బాధితులకు న్యాయం చేసేందుకు, నిందితులకు శిక్ష పడేందుకు కులం అవసరం లేదని అన్నారు. ఈ ఘటన ఆర్థిక లావాదేవీల్లో భాగంగా జరిగిందే అని స్పష్టం చేశారు. హత్య జరిగిన వెంటనే పోలీసులు స్పందించి నిందితుల్ని అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. బాధిత కుటుంబానికి న్యాయం చేసేందుకు సీఎం చంద్రబాబు నాయుడు సుదీర్ఘంగా చర్చించి కీలక నిర్ణయాలు తీసుకున్నారని పేర్కొన్నారు.

# బీహార్‌కు పైసలిస్తారు.. విద్యార్థులకు లేవా?

బకాయిలు చెల్లించకుండా ప్రభుత్వం విద్యార్థుల, యాజమాన్యాల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతోంది అని విమర్శలు చేశారు.హైదరాబాద్‌లోని నల్లకుంట పరిధిలోని ఉన్న శంకర్‌మఠ్‌కు బుధవారం ఉదయం బండి సంజయ్ వెళ్లారు. శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విదుశేఖర భారతి స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం, బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ..'ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకుండా బ్లాక్ మెయిల్ చేస్తే చూస్తూ ఊరుకుంటామా?. కమీషన్లు రావనే సాకుతోనే సర్కార్ పెద్దలు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించడం లేదా?. అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీని కూడా కాలరాస్తారా?. పదేపదే ఇచ్చిన మాటను తప్పే వాళ్లను ఏమనాలి అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు.బీహార్ ఎన్నికల కోసం తెలంగాణ నుంచే పైసలు పంపుతున్నారు కదా. మరి విద్యార్థుల భవిష్యత్తు కోసం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించలేని దిన స్థితిలో ప్రభుత్వం ఉందా?. తక్షణమే బకాయిలు రూ.10 వేల కోట్లు చెల్లించాలి. లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఉంటాయి. విద్యార్థులు, యాజమాన్యాలతో కలిసి నిరసనలకు దిగుతాం. ఖబడ్దార్ మంత్రులను రోడ్లపై తిరగనీయబోమని హెచ్చరిస్తున్నాం. ఇదే సమయంలో కళాశాలల యజమాన్యాలు కూడా ప్రభుత్వానికి భయపడి సమ్మె విరమిస్తే అంతే సంగతులని అన్నారు. అలా చేస్తే.. భవిష్యత్తులో వారికి ఎవరూ అండగా నిలబడే పరిస్థితి ఉండదన్నారు. మరోవైపు ఆరోగ్యశ్రీ బకాయిలపైనా ప్రైవేటు ఆసుపత్రులు రోడ్డెక్కడం తథ్యమని అన్నారు. మంత్రులు ప్రతి పనికి కమీషన్లు వసూలు చేస్తున్నారని.. వచ్చిన సొమ్మును కాంగ్రెస్ హైకమాండ్‌కు కప్పం కడుతున్నారు అంటూ విమర్శలు చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని అడిగితే విజిలెన్స్ దాడులంటూ బ్లాక్‌మెయిల్ చేస్తారా.. అంటూ ప్రభుత్వంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫైర్ అయ్యారు.ఆయన హైదరాబాద్‌లోని నల్లకుంట పరిధిలోని ఉన్న శంకర్‌మఠ్‌కు వెళ్లారు. అక్కడ బండి సంజయ్, శ్రు ంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విదుశేఖర భారతి స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకుండా ప్రభుత్వం విద్యార్థుల, యాజమాన్యాల భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని మండిపడ్డారు. తాము బ్లాక్‌మెయిల్ చేస్తే చూస్తూ ఊరుకుంటామా అని హెచ్చరించారు. కమీషన్లు రావనే సాకుతోనే సర్కార్ పెద్దలు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించడం లేదా అని ప్రశ్నించారు. అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీని కూడా కాలరాస్తారా అని ధ్వజమెత్తారు. పదేపదే ఇచ్చిన మాటను తప్పే వాళ్లను ఏమనాలని బండి సంజయ్ ఆక్షేపించారు.బీహార్ ఎన్నికలకు పైసలు ఇక్కడి నుంచే పంపుతున్నారు కదా.. అంటూ బండి సంజయ్ సెటైర్లు వేశారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించలేని దిన స్థితిలో ప్రభుత్వం ఉందా.. అని అన్నారు. తక్షణమే బకాయిలు రూ.10 వేల కోట్లు చెల్లించాలని లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు తప్పవని అన్నారు. విద్యార్థులు, యాజమాన్యాలతో కలిసి.. ఖబడ్దార్ మంత్రులను రోడ్లపై తిరగనీయబోమని వార్నింగ్ ఇచ్చారు. ఇక కళాశాలల యజమాన్యాలు కూడా ప్రభుత్వానికి భయపడి సమ్మె విరమిస్తే అంతే సంగతులని కామెంట్ చేశారు. అలా చేస్తే.. భవిష్యత్తులో వారికి ఎవరూ అండగా నిలబడే పరిస్థితి ఉండదన్నారు. మరోవైపు ఆరోగ్యశ్రీ బకాయిలపైనా ప్రైవేటు ఆసుపత్రులు రోడ్డెక్కడం తథ్యమని అన్నారు. మంత్రులు ప్రతి పనికి కమీషన్లు వసూలు చేస్తున్నారని.. వచ్చిన సొమ్మును కాంగ్రెస్ హైకమాండ్‌కు కప్పం కడుతున్నారని బండి సంజయ్ తీవ్ర ఆరోపణలు చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు కాంగ్రెస్ అభ్యర్థి ని ఎంఐఎం నేతలు నిర్ణయించారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ అభ్యర్థి ని ప్రకటించిన వెంటనే మజ్లిస్ నేతలు కలసి, తరువాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిశారని ఆరోపించారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ పక్కలో చేరడం మజ్లిస్‌కు అలవాటేనన్నారు. కిషన్‌రెడ్డి మంగళవారం బీజేపీ అభ్యర్థి లంకెల దీపక్‌రెడ్డి నామినేషన్ సందర్భంగా యూసఫ్‌గూడలో నిర్వహించిన ర్యాలీలో మాట్లాడారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నాయని మండిపడ్డారు. 'బీఆర్ఎస్ పనైపోయింది. ఆ పార్టీకి ఓటు వేస్తే మూసీలో వేసినట్లే. హైదరాబాద్‌ను లండన్, న్యూయార్క్, వాషింగ్టన్, సింగపూర్‌గా మారుస్తా అన్న వ్యక్తి ఫాంహౌస్‌లో పడుకున్నారు. పదేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసి, రాజీనామా చేసిన తరువాత ఫాంహౌస్ నుంచి బయటకు రాని వారికి ఓటు వేస్తామా'అని అన్నారు. జూబ్లీహిల్స్ అంటే అక్కడ అన్నీ అద్దాల మేడలని ప్రజలకు ఒక దురభిప్రాయం ఉందని, ఇక్కడ వీధుల్లో చూస్తే మురుగు నీరు, చెత్త, వెలగని వీధి లైట్లు, పార్కుల కబ్జాలు కనిపిస్తాయని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్‌లోని పెద్దమ్మతల్లి ఆలయానికి చెందిన 11 ఎకరాలను ఎంఐఎం పార్టీ వారికి జరిగిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు.

## ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాభివృద్ధి ౨ పొలాలు, రోడ్లు, చెరువులు ప్రాధాన్యంగా తీసుకురావాలి: వంశీ కుంజం

**ముసురుమిల్లి సచివాలయంలో మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ గ్రామసభ ఘనంగా నిర్వహణ**



**రంపచోడవరం మండలం, అక్టోబర్ 22 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా ముసురుమిల్లి గ్రామ సచివాలయంలో మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ఆర్ఇజిఎస్) గ్రామసభను సర్పంచ్ కోసు రమేష్ బాబు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజల సాంఘికాభివృద్ధి, ఉపాధి అవకాశాల విస్తరణ, వనరుల వినియోగంపై వివిధ అంశాలపై ఈ సమావేశంలో చర్చించబడింది. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన ముసురుమిల్లి ఎంపీటీసీ సభ్యులు వంశీ కుంజం మాట్లాడుతూ ౨ "2026%-%2027 ఆర్థిక సంవత్సరంలో మన పంచాయతీ పరిధిలో పొలాలు మరియు వ్యవసాయ రంగాలకు సంబంధించిన పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించాం. అదేవిధంగా చెరువుల నుండి పొలాలకు వెళ్లే రోడ్లు, బోదులు ఏర్పాటు చేయడం ద్వారా రైతుల రాకపోకలు సులభతరం చేయాలి," అని తెలిపారు. అదే సమయంలో ఆయన ఉపాధి హామీ కార్మికుల వేతనాలు సకాలంలో చెల్లించేలా అధికార యంత్రాంగం జాగ్రత్తలు తీసుకోవాలి అని సూచించారు. "కొత్తగా పెళ్లయిన కుటుంబాలకు కొత్త జాబ్ కార్డులు మంజూరు చేయడం, అలాగే పంచాయతీ పరిధిలోని అన్ని అర్హులకూ ఉపాధి హామీ కార్డులు 100% పూర్తిచేస్తే పంచాయతీకి మరిన్ని నిధులు లభిస్తాయి" అని వంశీ కుంజం పేర్కొన్నారు. ఈ గ్రామసభలో ఏపీ ఓ శ్రీనివాస్, టి.ఏ. నాగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ భాగ్యలక్ష్మి, బొబ్బా శేఖర్, సచివాలయ సిబ్బంది మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ వైద్య సేవల బకాయిలు తక్షణమే చెల్లించాలి

**సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఆషా ఆధ్వర్యంలో ఆందోళన**




**రాజమహేంద్రవరం, అక్టోబర్ 22 (అఖండ భూమి న్యూస్):** ఎన్టీఆర్ వైద్య సేవల నెట్వర్క్ ఆసుపత్రులలో పేరుకుపోయిన బకాయిలు తక్షణమే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ (ఆషా) ఆధ్వర్యంలో బుధవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట వైద్యులు, వైద్య సిబ్బంది ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆషా అధ్యక్షులు, డాక్టర్ విజయ కుమార్, తూర్పు గోదావరి జిల్లా ప్రతినిధులు భాస్కరరావు, అరుణ్ కుమార్ మాట్లాడుతూ.... ఎన్టీఆర్ వైద్య సేవల బకాయిలు చెల్లించాలని గత 13 రోజులుగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినా కనీసం స్పందించకపోవడం దారుణమన్నారు. కోట్లలో బకాయిలు పేరుకుపోయిన ప్రభుత్వానికి కనీసం చీమ కుట్టినట్లు కూడా లేదని ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణమే బకాయిలు చెల్లించాలని, లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బకాయిలు చెల్లించి పేదల ప్రాణాలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి ప్రైవేటు ఆసుపత్రులు వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## వసతి గృహాలలో పిల్లల సంరక్షణపై జిల్లా కలెక్టర్ హెచ్చరిక

**జిల్లా కలెక్టర్ కలెక్టర్ కీర్తి చేకూరి,**



**రాజమహేంద్రవరం అక్టోబర్ 22 (అఖండ భూమి న్యూస్):** జిల్లా వసతి గృహాలలో ఉండే పిల్లల విషయంలో అన్ని వసతి గృహాల వార్డెన్లు పూర్తి అప్రమత్తంగా ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం వహించరాదు అని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వసతి గృహాల నుండి పిల్లలను పంపేముందు, పిల్లల సంరక్షణలో భద్రతను గరిష్టంగా నిబంధిస్తూ, బంధువుల వివరాలు, తగిన ఆధారాలు ముందుగా నమోదు చేసుకున్న తర్వాత మాత్రమే వారితో పంపవలసినది అని స్పష్టం చేశారు. ఇటీవల నగరంలో చోటు చేసుకున్న సంఘటన నేపథ్యంలో, హాస్టల్ వార్డెన్‌కు షో కాజ్ నోటీసు జారీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ సంఘటనపై స్పెషల్ డిప్యూటీ కలెక్టర్తో సమగ్ర విచారణ చేపట్టడం జరుగుతోందని కూడా వెల్లడించారు. ప్రాథమిక దర్యాప్తులో, వసతి గృహాల్లో నిర్లక్ష్యం గమనించబడక పోయినప్పటికీ, ఆడపిల్లలు, వసతి గృహాల్లో ఉండే పిల్లల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్, ఈ హెచ్చరికల ద్వారా, వసతి గృహాల వార్డెన్లు పూర్తి అప్రమత్తత, జాగ్రత్త మరియు బాధ్యతా దృక్పథంతో విధులు నిర్వహించాలి అని ఆదేశించారు. ఈ చర్యల ప్రధాన ఉద్దేశ్యం ప్రజలకు స్పష్టంగా అర్థం అయ్యే విధంగా, పిల్లల భద్రతను మరింత బలపరచడం అని తెలిపారు.

## మాజీ సర్పంచ్ వాసిరెడ్డి దేవుళ్ళు కుటుంబాన్ని పరామర్శించిన మురళీరాజు



**రౌతులపూడి అక్టోబర్ 22 (అఖండ భూమి న్యూస్):** రౌతులపూడి మండలం రౌతులపూడి గ్రామంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి జమీల్ తండ్రి వాసిరెడ్డి దేవుళ్ళు ఇటీవల కాలంలో మరణించారు జమీల్ ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి పవిత్ర ఆత్మ శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించిన ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి భాస్కర్ బాబు ,అన్నవరం ఎంపీటీసీ దడాల సతీష్ అన్నవరం వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కొండపల్లి అప్పారావు మల్లంపేట గ్రామం సర్పంచ్ పోలుపర్తి తాతాజీ ,ఎస్ అగ్రహారం గ్రామం సర్పంచ్ శరణం శ్రీను ,కేదార్ శెట్టి నాగేశ్వరరావు పత్తిపాడు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు

## దానధర్మ ఆధ్వర్యంలో కార్తీకమాస పూజా సామాగ్రి పంపిణి

**ధార్మిక సంస్థల సేవా ప్రతినిధి" డివిడి ప్రసాద్"**



**కొయ్యూరు : అల్లూరి జిల్లా అక్టోబర్ 22 (అఖండ భూమి న్యూస్):** కార్తీక మాసం నేపథ్యంలో మండలంలోని పలు దేవాలయాలకు దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పూజా సామాగ్రి పంపిణీ చేశారు. ధార్మిక సంస్థల సేవా ప్రతినిధి డివిడి ప్రసాద్ ఆధ్వర్యంలో దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ కార్తీక మాసం సందర్భంగా సమకూర్చిన పూజా సామాగ్రిని ఆలయాల వద్దకు వెళ్లి ప్రసాద్ నేరుగా అందజేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అల్లూరి జిల్లాలో సుమారు 300 పైబడి దేవాలయాలకు కార్తీకమాసంలో ధూపదీప నైవేద్య పూజా సామాగ్రిని అందజేస్తున్నట్లు తెలిపారు. అలాగే ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల్లో 5 వేల దేవాలయాలకు పూజా సామాగ్రిని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. వెనుకబడిన ఆలయాల్లో నిత్యం ధూపదీప నైవేద్యాలకు వీలుగా పవిత్ర కార్తీక మాసంలో పూజా సామాగ్రి అందజేస్తున్నట్లు తెలిపారు. పూజా సామాగ్రి కావలసిన అర్చకులు ఆలయ కమిటీ సభ్యులతో కలిసి వినతి పత్రాన్ని సమర్పిస్తే అటువంటి ఆలయాలకు ధూప దీప నైవేద్యాలకు పూజా సామాగ్రిని అందజేయడం జరుగుతుందని వివరించారు. ఈ అవకాశాన్ని గిరిజన ప్రాంత ఆలయాల్లో పనిచేస్తున్న పూజారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఆర్ ఉమ్మడివరంలో కోటి సంతకాల సేకరణ

**మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం .**



**పుల్లల చెరువు అక్టోబర్ 22 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండలం ఆర్ఉమ్మడివరం గ్రామంలో కోటి సంతకాల సేకరణ (రచ్చబండ )కార్యక్రమంలో పాల్గొన్న యర్రగొండపాలెం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ఈ సందర్భంగా పుల్లల చెరువు మండల కన్వీనర్ దోమకాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ చేసి పేదలకు విద్యా వైద్యం దూరం చేయాలని చూస్తున్నారని అన్నారు .ఫీజులు చెల్లించుకోలేని పేద విద్యార్థులు వారి ప్రతిభ ఆధారంగా నైపుణ్యంతో వైద్య విద్యను అభ్యసించడానికి ఎంతో ఇష్టంగా ఉన్నారు .. మీరు చేసే ఈ ప్రైవేటీకరణ వలన పేద విద్యార్థులు వైద్య విద్యకు దూరమయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయి .కేవలం చంద్రబాబు నాయుడు బినామీలుకు ఈ మెడికల్ కాలేజీలను అప్పచెప్పి వారి ద్వారా వైద్య విద్యను వ్యాపార పరంగా చేయాలని ఒక దురదృష్టితో ముందుకు వెళ్తున్నారు అని మండిపడ్డారు .రాజధాని అంటూ లక్షల కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు కానీ కోట్లాది మంది పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించే ఆధునిక దేవాలయాల కోసం ఈ ప్రభుత్వం 5వేల కోట్లు ఖర్చు చేయలేదా?ఈ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరూ ముందుకు రావాలని ఈ సందర్భంగా పిలుపునివ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గం శాసనసభ్యులు తాడిపత్రి చంద్రశేఖర్ పుల్లలచెరువు మండల వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ దోమకాల వెంకటేశ్వర్లుజానకి రఘు ఉడుముల శ్రీను ఎల్ రాములు కోటిరెడ్డి పెద్దయన సుబ్బారెడ్డి గొడుగు ఆంజనేయులు వీరారెడ్డి మండల నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కొమరం భీం స్ఫూర్తితో ఆదివాసీ యువత ఐక్యంగా ముందుకు రావాలి ౨ టి.ఏ.సి తక్షణ చర్య అవసరం

**పోతవరం గ్రామంలో గోండు బొబ్బిలి కొమరం భీం 124వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ**




**రంపచోడవరంనియోజకవర్గం, అక్టోబర్ 22 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలం దేవారం గ్రామపంచాయతీ పరిధిలోని పోతవరం గ్రామ రామాలయం వద్ద ఆదివాసీ వీరుడు గోండు బొబ్బిలి కొమరం భీం 124వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొమరం భీం చిత్రపటానికి పూలమాలలతో ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ మాట్లాడుతూ "ఆనాటి నైజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన కొమరం భీం జల్%-%జంగిల్%-%జమీన్ నినాదంతో ఆదివాసీలలో చైతన్యం నింపారు. ఆయన స్ఫూర్తి మనకు శాశ్వత దీప్తి. ఆదివాసీ హక్కులు, చట్ట పరిరక్షణ కోసం తన ప్రాణాలను అర్పించిన భీం స్ఫూర్తిని నేటి తరాలు అనుసరించాలి" అని పేర్కొన్నారు. భారత్ ఆదివాసీ పార్టీ దేవీపట్నం మండల అధ్యక్షులు చవలం విద్యాసాగర్ మాట్లాడుతూ ౨ "కొమరం భీం స్ఫూర్తితో నేటి ఆదివాసీ యువత షెడ్యూల్డ్ ప్రాంత సంస్కృతి, హక్కులు, వనరుల పరిరక్షణ కోసం ఐక్యంగా నిలబడాలి. ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ (టి.ఏ.సి) తక్షణమే సమావేశం నిర్వహించి షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టంపై తీర్మానం చేసి ప్రత్యేక ఆదివాసీ డీఎస్సీ ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నాము" అన్నారు. అలాగే ఆయన, "ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు అరకులో ఆదివాసీ నిరుద్యోగులకు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలి. షెడ్యూల్డ్ ప్రాంతంలోని 35 ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు మరియు ఉపాధి అవకాశాలు స్థానిక ఆదివాసీలకే మొదటి ప్రాధాన్యంగా ఇవ్వాలి. లేకపోతే భవిష్యత్తులో ఆదివాసీ ఓటు బ్యాంక్ సమాధానం చెబుతుంది" అని హెచ్చరించారు. ఈ వేడుకల్లో వైఎస్ఆర్సిపి యూత్ కన్వీనర్ మరియు శరభవరం, దేవారం ఎంపీటీసీ సభ్యులు తుర్రం జగదీష్ దొర, కారం రంగారావు దొర, కారం సత్యనారాయణ దొర, మడకం కృష్ణ దొర, కుంజం అబ్బులు దొర, చవలం వెంకాయమ్మ, తాటి గంగాభవాని, కారం శ్రీనివాస్ దొర తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మ కమిటీ పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం లో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యప్రభ రాజా





for kind consideration& Intimation for the period of two years – Submitted – Reg.

Ref: Memo No.ATMA/III/2024, Dt: 16.12.2024 of the Project Director, ATMA, Kakinada.

***

I submit to inform that, the followingmembers are selected as ATMA Block Farmer Advisory Committee (BFAC) Chairman, DFAC & Members to monitor ATMA Block level activities, passing of Resolutions and preparation of Block Action Plan under ATMA Scheme in **Tuni Block**and they are active for the period of two yearsi.e., from **01-04-2025 to 31-03-2027** under ATMA Scheme. List of member's names mentioned below.

| S.No | Name of the BFAC Member | Sector | Gender | Category | Village | Contact Number | Remarks |
|---|---|---|---|---|---|---|---|
| 1 | Naraharasetti Surya Prakash Rao | Agriculture | Male | Gen. | PE Chinnayipalem | 9848284566 | Chairman |
| 2 | Yellapu China Babu | Horticulture | Male | BC | Subadrayampeta | 9177686246 | Member |
| 3 | Kasipu Sreenu | Sericulture | Male | Gen. | Dondawaka | 9959037733 | Member |
| 4 | Bandi Laxmi | Farmer Community Group | Female | Gen. | T Thimmapuram | 9848705665 | Member |
| 5 | Gorli Ramanamma | Animal Husbandry/Cattle | Female | BC | Velamakothuru | 9346565655 | Member |
| 6 | Sunkara Lova Raju | Agriculture | Male | Gen. | N chamavaram | 9912708972 | Member |
| 7 | Kanthamreddy Jogeswara Rao | Horticulture | Male | Gen. | Endugupalli | 9618270964 | Member |
| 8 | Butchireddy Yerrayya Naidu | Agriculture | Male | BC | SR Peta | 9676743821 | Member |
| 9 | Chitikela Maathiya Naidu | Farmer Community Group | Male | BC | KE Chinnayapalem | 9849538279 | Member |
| 10 | Ankamreddy Ammaji | Animal Husbandry/Cattle | Female | BC | Allipudi | 9640149977 | Member |
| 11 | Chinthala Venkata Laxmi | Agriculture | Female | BC | Kotha Kottam | 9490743591 | Member |
| 12 | M Rama Krishna | Agriculture/Fisheries | Male | BC | PE Chinnayipalem | 6305310741 | Member |
| 13 | Kaliboyina Naga Chandra Rao | Horticulture | Male | BC | Kothapalli | 9505738894 | Member |
| 14 | Manimala Lovaraju | Fisheries/Agriculture | Male | BC | Piramallapuram | 9059358888 | Member |
| 15 | Addala Ramalingeswara Rao | Agriculture | Male | SC | Thondangi | 8121884593 | Member |
| 16 | Dadala Suwarna Latha | Animal Husbandry | Female | SC | Kodada | 9177823501 | Member |
| 17 | Tummala Satyendranath | Agriculture | Male | Gen. | Annavaram | 9493709339 | Member |
| 18 | Samam Satyanarayana | Horticulture | Male | BC | Konthangi | 9849693903 | Member |

::2::

| S.No | Name of the BFAC Member | Sector | Gender | Category | Village | Contact Number | |
|---|---|---|---|---|---|---|---|
| 19 | Devara Nagamani | Farmer Community Group | Female | BC | Annavaram | 7569090533 | Member |
| 20 | Duvvada Dalambha Mani | Agriculture | Female | SC | Kathipudi | 9866418435 | Member |
| 21 | Jartha Balaraju | Animal Husbandry | Female | ST | Srungadhara | 9959351924 | Member |
| 22 | adagiri Venkata Ramana | Horticulture | Male | Gen. | Rowthulapudi | 9000631747 | Member |
| 23 | Palla Sreenu | Agriculture | Male | BC | N N Patnam | 9177877441 | Member |
| 24 | Vanthu Sekhar | Animal Husbandry | Male | ST | M Kothuru | 8497984025 | Member |
| 25 | Maraka Manga | Agriculture | Female | BC | S Pydipala | 8179483533 | Member |
| 26 | Vanthu Anjamma | Farmer Community Group | Female | ST | Raghavapatnam | 9949161580 | Member |
| 27 | Karnam Venkata Subramanya Appa Rao | DFAC Member | Male | Gen. | Kathipudi | 9533033599 | DFAC |

This is submitted for favour kind information.

Yours faithfully

BTT Convenor,ATMA/ADA ®,
Tuni Block., East Godavari Dist.

Copy submitted to the District Agriculture Officer, Kakinada for favour of kind information.

amazon.in Great Indian Festival Diwali Special Karva Chauth Gift Sets Min 40% off* Shop now

**ప్రత్తిపాడు అక్టోబర్ 22 (అఖండ భూమి న్యూస్):** అన్నవరం హరిహర రిసార్ట్స్‌లో తుని జోన్ ఆత్మ కమిటీ పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ ప్రమాణ స్వీకారం చేసిన కొత్త పాలకవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు శంకవరం, రౌతులపూడి మండలాల కూటమి సభ్యులు ఈ ఆత్మ కమిటీలో భాగస్వాములుగా ఉన్నారని చెప్పారు. ప్రత్తిపాడు తుని నియోజకవర్గాల ఆత్మ కమిటీ పాలకవర్గ సభ్యులు ఒకే కుటుంబంగా భావించి, రైతుల అభివృద్ధి కోసం కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. రైతుల సమస్యలను తెలుసుకుని, వారికి సాంకేతిక అవగాహన శిక్షణ ప్రదర్శన క్షేత్రాలు చైతన్య యాత్రలు నిర్వహించడం వంటి కార్యక్రమాల ద్వారా సహాయం చేయాల్సిన బాధ్యత ఆత్మ కమిటీలపై ఉందని ఆమె పేర్కొన్నారు వాతావరణ మార్పులు పంటల ఎంపిక మార్కెటింగ్ వంటి అంశాలపై రైతులకు సమయానుకూల సమాచారం అందించడం అత్యంత కీలకమని ఆమె సూచించారు ఉత్తమ రైతులను గుర్తించి ప్రోత్సహించాలి, వారి విజయాలను ఇతరులకు ఆదర్శంగా చూపించాలన్నారు. ఆత్మ కమిటీ వ్యవసాయ రంగం మరియు అనుబంధ రంగాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తారని ఆమె ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు)మరియు ఎన్డిఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల :నియంత్రణ పై విధ్యార్థులకు అవగాహన.




**కొయ్యూరు, అల్లూరి జిల్లా అక్టోబర్ 22 (అఖండ భూమి న్యూస్):** మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ వినియోగంతో యువతతో పాటు అనేక కుటుంబాలు నాసనమవుతున్నాయని , ఆరోగ్యాన్ని,భవిష్యత్ ను నాశనం చేసే అలాంటి వాటికి దూరంగా ఉండాలనీ డ్రగ్స్ నియంత్రణ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అధికారి ఎస్. నారాయణరావు విధ్యార్థులకు సూచించారు. కొయ్యూరు మండలం మర్రిపాలెం మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం ఈగల్ స్పెషల్ పోర్స్ మరియూ స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె సుధా, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మహాలక్ష్మీ ఈగల్ పోర్స్ సభ్యులు అర్. శ్రీరామమూర్తి తదితరుల ఆధ్వర్యంలో ఇక్కడ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ జోలికి పోకుండా ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలనీ ఆయన విధ్యార్థులకు సూచించారు. ప్రిన్సిపాల్ సుధా మాట్లాడుతూ ఏంతో భవిష్యత్ ఉన్న యువత ప్రశమికంగానే అలాంటి దురలవాట్లు కు వెళ్లకుండా జాగ్రత్త గా ఉంటూ మంచి జీవితాన్ని ఆస్వాదించాలని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో ఈగల్ పోర్స్ ఎస్ ఐ అర్ శ్రీరామ్, సభ్యులు శేఖర్,అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది, విధ్యార్థులు పాల్గొన్నారు.

## చిన్నపిల్లలపై అగత్యాలు జరుగుతున్న పట్టించుకోని ప్రభుత్వం

**అరకు మాజీ ఎంపీ" గొడ్డేటి మాధవి"**




**కొయ్యూరు అల్లూరి జిల్లా అక్టోబర్ 22 (అఖండ భూమి న్యూస్):** మహిళలుచిన్నపిల్లలపై అగత్యాలు జరుగుతున్న కూటమి ప్రభుత్వం నమ్మకం నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని అరకు మాజీ ఎంపీ వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి గొడ్డేటి మాధవి విమర్శించారు. బుధవారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో మాజీ ఎంపీ మాధవి మాట్లాడుతూ తుని నియోజకవర్గంలో 8వ తరగతి చదువుతున్న బాలికపై టిడిపి పార్టీకి చెందిన కౌన్సిలర్ నారాయణరావు అగత్యానికి పాల్పడ్డాడని నిందితులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వంలో మహిళలు బాలికలపై అరాచకాలు దౌర్జన్యాలు ఎక్కువయ్యాయన్నారు. చదువుతున్న బాలికపై అగాధ్యం చేయడమే కాకుండా ప్రశ్నించిన యువకులపై తాను టిడిపి పార్టీకి చెందిన కౌన్సిలర్లని బెదిరింపులకు దిగడం విడ్డూరంగా ఉందన్నారు. ఆ వ్యక్తిపై ప్రభుత్వం చర్యలు చేపట్టకపోవడం మంచి పద్ధతి కాదని వెంటనే నారాయణరావును శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనలో పోలీసులు ప్రభుత్వానికి కొమ్ము కాయకుండా నిష్పక్షపాతంగా విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకొని బాలికకు తగిన న్యాయం చేయాలని ఆమె కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

## ప్రముఖ ఆర్ఎంపి పోతుల చిరంజీవి( శివయ్య డాక్టర్)ఆకస్మిక మృతి



**ఆలమూరు, అక్టోబర్ 22( అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామానికి చెందిన ప్రముఖ ఆర్ఎంపి పోతుల చిరంజీవి అనే శివయ్య డాక్టర్ (80)మృతి. ఈయన గత కొంతకాలంగా ఇంటి వద్దనే ఉంటున్నారు. మంగళవారం అర్ధరాత్రి ఒంటిగంట ప్రాంతంలో ఆకస్మికంగా తుది శ్వాస విడిచినారు. ఈయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమారుడు పోతుల చంద్రమోహన్ దుళ్ళ అమరావతి హై స్కూల్ ప్రిన్సిపాల్.గత 60 సంవత్సరాలుగా శివయ్య డాక్టర్ గా చొప్పెల్ల మరియు పరిసర గ్రామ ప్రజలకు సుపరిచితుడు. తన వద్దకు వచ్చే పేషెంట్లకు వైద్యం చేయుటలో దిట్ట. ఈయన హస్తవాసి మంచిదని వందలాదిమంది ఈయన వద్దే వైద్యం చేయించుకునేవారు. తన వద్దకు వచ్చే పేషంట్ల వ్యాధులను, బాధలను సహనంగా విని తగిన విధంగా నిధానంతో ట్రీట్మెంట్ చేసేవారు. శివయ్య డాక్టర్ రోగి చెయ్యి పట్టుకుంటే సగం వ్యాధి నయమయ్యేటంతగా పేషెంట్లకు ఈయనంటే మంచి నమ్మకం ఉండేది,డాక్టర్ శివయ్య భరోసా పేషెంట్ కి కొండత ధైర్యాన్ని, బలాన్ని ఇచ్చేవి.ఈయన అందరికీ తల్లో నాలుకలా ఉంటూ ఆరోగ్య సలహాలు ఇస్తూ, ఆహార నియమాలు చెపుతూ మంచి సూచనలు ఇచ్చేవారు. అలాంటి శివయ్య డాక్టర్ మృతి తీరని లోటు అని ఆయన వద్ద వైద్యం చేయించుకున్న వారు చాలామంది బోరున విలపించారు. శివయ్య డాక్టర్ మృతి పట్ల కూటమి నాయకులు, వైసీపీ నాయకులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు సంతాపం వ్యక్తం చేసి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే ఆర్ఎంపీ వైద్యులు ఈలి రాధాకృష్ణ, ఓలేటి నారాయణరావు, ఈలి బ్రహ్మేంద్ర, ఈలి రాజేంద్ర, మెడికల్ షాప్ ఓనర్స్ పేరూరి ప్రసాద్ స్వామి, పేరూరి సురేష్, గుల్లపూడి రమేష్ తదితరులు శివయ్య డాక్టర్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## పట్టపగలే వీధి దీపాలు కోట్లలో ప్రజాధనం వృధా

**పుల్లల చెరువులో వీధి దీపాల నిర్వాహణలో నిర్లక్ష్యం ప్రజా ధనం వృథా అవుతోందంటూ స్థానికుల ఆవేదన...**

**చూసి చూడనట్టు ఉన్నత అధికారులు**





**పుల్లల చెరువు అక్టోబర్ 22 (అఖండ భూమి న్యూస్):** పుల్లల చెరువు పంచాయతీ పరిధిలో వీధి దీపాల నిర్వాహణలో తీవ్ర నిర్లక్ష్యం చోటు చేసుకుంటోంది. పగలు, రాత్రి అనే తేడా లేకుండా వీధి లైట్లు వెలుగుతుండటంతో ప్రజా ధనం వృథా అవుతోందని గ్రామస్థులు తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వీధి దీపాలు సక్రమంగా పనిచేయాల్సినప్పుడు, నిర్వహణ లోపాల వల్ల ఎప్పుడూ వెలిగిపోతూ ఉండడం పంచాయతీ అధికారుల నిర్లక్ష్యాన్ని బహిర్గతం చేస్తోంది. ఈ లైట్లు నిరంతరం వెలుగుతుండటంతో విద్యుత్ బిల్లులు పెరిగిపోవడమే కాకుండా, బల్బులు కూడా ముందుగానే పాడైపోతున్నాయి. స్థానికులు మాట్లాడుతూ ౨ "గ్రామంలో పగలు కూడా లైట్లు ఆరిపోవడం లేదు. ఎవరూ పట్టించుకోవడం లేదు. ఎలక్ట్రిసిటీ బిల్లు పంచాయతీ నిధుల నుంచే చెల్లించాలి కాబట్టి ప్రజా ధనం వృథా అవుతోంది. పైగా లైట్లు త్వరగా కాలిపోవడం వల్ల తరచూ మరమ్మత్తులు చేయాల్సి వస్తోంది," అని తెలిపారు. ఇక పుల్లల చెరువు మాత్రమే కాకుండా పరిసర గ్రామాల్లోనూ ఇదే పరిస్థితి ఉందని వారు చెబుతున్నారు. పంచాయతీ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు తక్షణ చర్యలు తీసుకుని సమస్య పరిష్కరించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. "వీధి దీపాల నిర్వహణకు ప్రత్యేక సిబ్బందిని నియమించి, పగలు లైట్లు ఆపే విధంగా పర్యవేక్షణ ఉండాలి. లేకపోతే ప్రజా ధనం వృథా అవుతూనే ఉంటుంది," అని గ్రామంలోని పెద్దలు అభిప్రాయపడ్డారు. ప్రజల డిమాండ్ మేరకు అధికారులు వెంటనే స్పందించి, లైట్ల ఆటోమేటిక్ టైమర్ వ్యవస్థను పునరుద్ధరించడం ద్వారా సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

## స్వచ్ఛత హీకార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి... నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్

**ఎమ్మార్వో ఆఫీస్ ఆవరణలో కాంపౌండ్ వాల్ ప్రారంభించి మొక్కలు నాటిన జ్యోతుల నవీన్, ఆర్డీవో శ్రీ రమణి**





**కాకినాడ జిల్లా గండేపల్లి అక్టోబర్ 22 (అఖండ భూమి న్యూస్):** యువత, ఉద్యోగులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు స్వచ్ఛతాహి సేవలో భాగస్వాములు కావాలని జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ సూచించారు. స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాల్లో భాగంగాగండేపల్లి ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛత హీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జ్యోతుల నవీన్, ఆర్డీవో శ్రీ రమణి పాల్గొని ఎమ్మార్వో ఆఫీస్ కాంపౌండ్ వాల్ ను ప్రారంభించి మొక్కలను నాటారు. ఈసందర్భంగావారు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతోపాటూ మనచుట్టుప్రక్కల ఉన్న పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలన్నారు. ముఖ్యంగా మండలంలోని అన్ని గ్రామాల నుంచి ఏదో ఒక సమస్య పరిష్కారం కోసం ఎమ్మార్వో కార్యాలయానికి రావడం జరుగుతుందని ఇక్కడ ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటే వచ్చిన వారికి ప్రశాంతమైన వాతావరణం లో కొద్దిసేపు గడపడానికి అవకాశం ఉంటుందని ఇంత చక్కని కార్యక్రమం నిర్వహించిన ఎమ్మార్వో శ్రీనివాస్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్, పుష్కర ప్రాజెక్టు కమిటీ చైర్మన్ అడబాల భాస్కరరావు, ఎస్వీఎస్ అప్పలరాజు, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు, వైస్ ఎంపీపీ కుంచే రాజా, క్లస్టర్ ఇంచార్జ్ జాస్తి వసంత్, గండేపల్లి సొసైటీ చైర్మన్ కంటిపూడిసత్యనారాయణ, కందుల చిట్టిబాబు, అభివృద్ధి కమిటీ డైరెక్టర్ భూపాలపట్నం ప్రసాద్, యర్రంశెట్టి బాబ్జి, బొల్లం రెడ్డి రామకృష్ణ, వెలమాకి కాశి, డిప్యూటీ ఎమ్మార్వో తదితరులు పాల్గొన్నారు,

# కొమరం భీం స్ఫూర్తితో ఉద్యమం కొనసాగించాలి

## ఆదివాసీ హక్కుల సాధన కోసం ఐక్యంగా ముందుకు రావాలి : కుంజా శ్రీను





**రంపచోడవరంనియోజకవర్గం, అక్టోబర్ 22 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలం సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఇందుకూరు గ్రామంలో ఆదివాసీ మహావీరుడు కొమరం భీం 124వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను పాల్గొని మాట్లాడుతూ, ఆదివాసీ హక్కుల సాధనలో కొమరం భీం చేసిన త్యాగాలు, పోరాటం నేటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. "జల్%-%జంగిల్%-%జమీన్" (నీరు%-%అడవి%-%భూమి) నినాదంతో నవాబులు, జమీందారుల దోపిడీకి వ్యతిరేకంగా కొమరం భీం స్ఫూర్తిదాయక ఉద్యమం నడిపారని ఆయన గుర్తు చేశారు. "ఆదివాసీల భూమి, నీరు, అడవులు, సంపద వాటిపై పూర్తి హక్కు ఆదివాసీలకే ఉంది" అని స్పష్టం చేశారు. కుంజా శ్రీను మాట్లాడుతూ, "కొమరం భీం వంటి స్వతంత్ర సమరయోధుల త్యాగాల వల్లే భారత రాజ్యాంగంలో ఆదివాసీలకు ప్రత్యేక హక్కులు, రక్షణ చట్టాలు లభించాయి. జైపాల్ సింగ్ ముండా చొరవతో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగంలో ఆదివాసీల హక్కులను చేర్చారు," అని గుర్తు చేశారు. అయితే రాజ్యాంగం ఇచ్చిన ఆ హక్కులు నేటి వరకు పూర్తిగా అమలు కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "79 సంవత్సరాల స్వాతంత్ర్యానంతరం కూడా ఆదివాసీ చట్టాలు కాగితం మీదే ఉన్నాయి. ప్రభుత్వాలు, అధికారులు, రాజకీయ నాయకులు ఆదివాసీల సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారు," అని విమర్శించారు. ఆయన మాట్లాడుతూ, "ఆదివాసీల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలు (ఐ టి డి ఏ) నేడు ఆదివాసీలకు కాకుండా నాన్-ట్రైబల్స్ ప్రయోజనాల కేంద్రాలుగా మారాయి. ఇది ఎంతో దురదృష్టకరం," అని అన్నారు. అదే విధంగా, రాజ్యాంగ రిజర్వేషన్లతో గెలిచిన ఆదివాసీ ఎమ్మెల్యేలు, ఎంపీలు తమ సమాజం కోసం కాకుండా నాన్ ట్రైబల్స్‌కు సేవ చేస్తూ ఆదివాసీ హక్కులను తాకట్టు పెడుతున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. "ప్రజా ప్రతినిధులు ఆదివాసీల సంక్షేమం, చట్టాల అమలు, అభివృద్ధి కోసం కృషి చేయకపోతే, ఉద్యమాలు తప్పవు," అని హెచ్చరించారు. ఆయన ప్రభుత్వాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, "ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీ చట్టాల అమలు విషయంలో నిర్లక్ష్యం చూపుతున్న అధికారులపై తక్షణ చర్యలు తీసుకోవాలి," అని డిమాండ్ చేశారు.

# ధర్మ సేవలో దాతృత్వం ౹ ఆలయాల అభివృద్ధికి లక్షల రూపాయల విరాళాలతో ముందున్న కంబాల శ్రీనివాసరావు

తోకాడ శ్రీ వెంకటేశ్వర స్వామి, రామాలయానికి లక్ష రూపాయలు ౹ గోకవరం శ్రీ కనకదుర్గమ్మ ఉత్సవాలకు రెండు లక్షల విరాళం





**గోకవరం, అక్టోబర్ 22 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా ఆధ్యాత్మికతతో పాటు సేవా భావంతో కూడిన దాతృత్వం చూపిస్తూ, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన రాష్ట్ర అధ్యక్షులు మరియు బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు పలు ఆలయాల అభివృద్ధికి లక్షల రూపాయల విరాళాలు అందజేశారు. రాజానగరం మండలం తోకాడ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి, రామాలయానికి కంబాల శ్రీనివాసరావు లక్ష రూపాయల విరాళాన్ని కమిటీ సభ్యులకు బుధవారం అందజేశారు. ఆలయ అభివృద్ధికి సహకరించాలని ముందుగా కమిటీ సభ్యులు నల్లమిల్లి సుబ్బారావు, మేడిద గంగరాజు, యళ్ల వీరబాబు తదితరులు ఆయనను ఆహ్వానించగా, అప్పట్లోనే శ్రీనివాసరావు లక్ష రూపాయల విరాళాన్ని ప్రకటించారు. ఆ హామీ మేరకు తాజాగా చెక్ రూపంలో విరాళాన్ని సీఎండీ కార్యాలయంలో కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఇక గోకవరం గ్రామంలోని వీరభద్రుని గద్దెలోని శ్రీ కనకదుర్గమ్మవారి ఆలయంలో జరిగిన దసరా నవరాత్రి మహోత్సవాల సందర్భంగా ఆయన మొత్తం రెండు లక్షల రూపాయల విరాళం ప్రకటించారు. మొదటి విడతగా లక్ష రూపాయల చెక్కును అన్నసమారాధన రోజున ఆలయ కమిటీ సభ్యులకు అందజేయగా, రెండో విడతగా మరో లక్ష రూపాయల చెక్కును బుధవారం సీఎండీ కార్యాలయంలో అందజేశారు. అదే విధంగా సీతానగరం మండలం ముగ్గళ్ళ గ్రామంలోని గోదావరి మాత ఆలయానికి ఇరువైపులా స్టీల్ ఫెన్సింగ్ పనుల కోసం రూ.50,000 విరాళాన్ని ప్రకటించి, తొలి విడతగా రూ.25,000ను ఆన్లైన్ ద్వారా బుధవారం కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం పెద్దలు, గ్రామ ప్రముఖులు పాల్గొని కంబాల శ్రీనివాసరావు సేవా భావాన్ని ప్రశంసించారు. ఆయన విరాళాలు ఆలయాభివృద్ధికి, భక్తుల సౌకర్యాల విస్తరణకు తోడ్పడతాయని అందరూ పేర్కొన్నారు.

# వైయస్ఆర్ టీయూసీ కాకినాడ జిల్లా ఉపాధ్యక్షుడిగా నరాలశెట్టి నరసయ్య నియామకం



వైయస్ఆర్ కుటుంబానికి వీర విధేయుడిగా గుర్తింపు పొందిన గోకవరం నాయకుడు

**గోకవరం, అక్టోబర్ 22 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పునరుద్ధరణ దిశగా పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలు రాష్ట్ర రాజకీయాల్లో కొత్త ఉత్సాహాన్ని రేకెత్తిస్తున్నాయి. పార్టీ పునర్వ్యవస్థీకరణలో భాగంగా అనుబంధ విభాగాలను బలోపేతం చేస్తూ, ఉద్యమ స్ఫూర్తిని తిరిగి నింపే చర్యలకు జగన్ శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో కాకినాడ జిల్లా వైయస్ఆర్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (వైయస్ఆర్ టీయూసీ) ఉపాధ్యక్షుడిగా జగ్గంపేట నియోజకవర్గం, గోకవరం మండలానికి చెందిన సీనియర్ నాయకుడు నరాలశెట్టి నరసయ్యను నియమించారు. నరసయ్య వైయస్సార్ కుటుంబానికి ఎప్పటి నుంచీ వీర విధేయుడిగా ప్రసిద్ధి పొందారు. పార్టీ పిలుపునిస్తే తన అనుచరులతో కలిసి భారీగా పాల్గొని కార్యక్రమాలకు జోష్ తెస్తారు. ఆయన చతురత, మాట తీరు పార్టీ శ్రేణుల్లో ఆత్మవిశ్వాసం పెంచడమే కాక ప్రజల్లోనూ విశ్వాసాన్ని పెంచుతుందని పార్టీ నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ నియామకంపై ఆనందం వ్యక్తం చేసిన నరాలశెట్టి నరసయ్య మాట్లాడుతూ ౹ "పార్టీ అధిష్టానం నాపై ఉంచిన విశ్వాసానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం కోసం అహర్నిశలు కృషి చేస్తాను. ప్రజల సమస్యల పరిష్కారమే నా లక్ష్యం," అని అన్నారు. నరసయ్యకు ఈ బాధ్యత లభించడం పట్ల గోకవరం మండలంలోని పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు. ఆయనకు మద్దతుగా అనేక మంది శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# అంబరాన్ని తాకిన అంబలం పూజా.



**జి.మాడుగుల, అక్టోబర్ 22 (అఖండ భూమి న్యూస్):** అయ్యప్ప మాలా దారులతో జి.మాడుగుల బుధవారం కళకళలాడింది. బుధవారం స్థానిక సాయిబాబా ఆలయం సమీపంలో అంబలం పూజను అయ్యప్ప మలదారులు నిర్వహించారు.. మధ్యాహ్నం అంబలం పూజా ప్రగణం లో హెూమం నిర్వహించారు. పాడేరు, చింతపల్లి నుండి అయ్యప్ప మాలా దారులతో కిటకిటలాడింది. ఈ పూజకు జి.మాడుగుల నుండి అధిక సంఖ్య లో భక్తులు హాజరయ్యి విజయవంతం చేశారు. పూజకు హాజరైన వారికి పలువురు మాల దారుల కృతజ్ఞతలు తెలిపారు.

# కార్తీక మాసంలో రంపచోడవరం శివాలయాల్లో భక్తుల సందడి ౹ శివనామస్మరణతో మార్మోగిన దేవాలయాలు





**రంపచోడవరం, అక్టోబర్ 22 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా, కార్తీక మాసం ఆరంభంతో రంపచోడవరం డివిజన్ అంతటా భక్తి వాతావరణం అలుముకుంది. మంగళవారం సాయంత్రం ఆకాశదీపాలతో ఆధ్యాత్మిక వెలుగులు నిండగా, బుధవారం తెల్లవారు జామున నుంచే పట్టణంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయం, శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి దేవాలయం, మధ్యవీడు శివాలయం, రంప రోడ్డు శివాలయం వంటి ప్రసిద్ధ క్షేత్రాలలో భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి శివనామస్మరణతో ఆ ప్రాంతమంతా భక్తి రసమయంగా మారింది. తెల్లవారు జామున మొదలైన ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకారాలు, హారతులతో దేవాలయాలు ఆధ్యాత్మిక మాధుర్యాన్ని ప్రసరించాయి. మహిళలు దీపాలతో శివాలయ ప్రదక్షిణలు చేస్తూ, యువతీ యువకులు శివనామ గానం చేస్తూ భక్తి తరంగాలను విరజిమ్మారు. స్థానిక హిందూ ధర్మ ప్రచార భక్త మండలి కో-ఆర్డినేటర్ నల్లమిల్లి వేంకటరామారెడ్డి మాట్లాడుతూ, "కార్తీక మాసం ప్రతి రోజూ శివారాధనకు శ్రేష్ఠమైనది. భక్తులు దీపదానం చేయడం, సాయంత్రం ఆకాశదీపం వెలిగించడం ద్వారా శివయ్య కృప పొందుతారు," అని తెలిపారు. కార్తీక మాసం తొలి వారంలోనే రంపచోడవరం పరిసర శివాలయాలు భక్తులతో నిండిపోవడం, పట్టణమంతా శివనామస్మరణతో మార్మోగిపోవడం విశేషం. రాబోయే రోజుల్లో కూడా ప్రతిరోజు ఉదయం ప్రత్యేక అభిషేకాలు, హెూమాలు, దీపోత్సవాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# శ్రీశైల దేవస్థానం శ్రీశైలంలోసాంస్కృతిక కార్యక్రమాలు



**శ్రీశైలం అక్టోబర్ 22 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా(శ్రీభ్రామరీ కూచిపూడి డాన్సు అకాడమీ, హైదరాబాద్ వారిచే సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్యకార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో వినాయకకౌత్వం, తాండవనృత్యం, నమశ్శివాయతే, శివపంచాక్షరి,శివమంగళాష్టకం తదితర గీతాలకు స్తోత్ర, సౌమ్య, కాంచన తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ,బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. శ్రీశైల దేవస్థానం కార్యనిర్వాన అధికారి ఎం శ్రీనివాసులు తెలిపారు

# వైసీపీ శవ, కుల రాజకీయాలు చేస్తుంది

జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర



**నర్సీపట్నం అక్టోబర్ 22 (అఖండ భూమి న్యూస్):** కందుకూరు ఘటనపై వైసీపీ శవ, కుల రాజకీయాలు చేస్తుందని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర ఆరోపించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కందుకూరులో జరిగిన ఘటనను బూచిగా చూపించి ఉపముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ను ఏ1గా చేర్చాలని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును ఏ2గా, మంత్రి నారా లోకేష్ ను ఏ3గా చేర్చాలని వైసీపీ నాయకుడు జక్కంపూడి రాజా అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. శవరాజకీయాలతో వైసీపీ పార్టీ పుట్టిందని ఎద్దేవా చేశారు. అటువంటి పార్టీ చెప్పే మాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కందుకూరు ఘటనను కులాలతో ముడి పెట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఒక పక్క తండ్రి చనిపోయి భౌతికకాయం ఇంటికి కూడా చేరని పరిస్థితిలో ముఖ్యమంత్రి పదవి కోసం వైయస్. జగన్ సంతకాల సేకరణ చేసిన వ్యక్తి నుండి ఇలాంటి శవ రాజకీయాలు వచ్చాయన్నారు. కులాలు, మతాలు ప్రాంతాల వారిగా రాజకీయాలు చేయడంతోనే మీకు 11 సీట్లు ఇచ్చి ప్రజలు స్వస్తి పలకారని చెప్పారు. ఇప్పుడు కూడా అటువంటి శవ, కుల రాజకీయాలు చేయాలనుకుంటే భవిష్యత్లో మీ పార్టీ కనుమరుగయ్యే ప్రమాదం ఉందని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పూడి చక్రవర్తి, జిల్లా కార్యదర్శి అల్లాడ సురేష్, గొలుగొండ మండల పార్టీ అధ్యక్షులు గండెం దొరబాబు, చోద్యం పిఏసిఎస్ డైరెక్టర్ రేగుబళ్ల సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు

# నూతన సిఐ కె అజయ్ కుమార్ ని కలిసిన ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు

డాక్టర్ షేక్ ఇస్మాయిల్



**యర్రగొండపాలెం అక్టోబర్ 22 (అఖండ భూమి న్యూస్):** ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం నూతన పదవీ బాధ్యతలు స్వీకరించిన సిఐ కె అజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ షేక్ ఇస్మాయిల్ సొసైటీ సభ్యులు షేక్ చోటు సయ్యద్ ముక్తియర్ ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ మునాఫ్

# సీఎం సహాయనిది పేదలకు వరం

సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన జ్యోతుల నవీన్





**కాకినాడ జిల్లా జగ్గంపేట అక్టోబర్ 22 (అఖండ భూమి న్యూస్):** పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం అని, పేద కుటుంబాలు వైద్యకోసం దరఖాస్తు చేసిన వెంటనే సీఎం నిధులు మంజూరు చేస్తున్నారని జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో బుధవారం గోకవరం మండలం గోకవరం గ్రామానికి చెందిన కంటిపూడి సునీత రమాదేవికి 36,278 రూపాయలు, గోకవరం మండలం గాదేలపాలెం గ్రామానికి చెందిన పీత రాజేశ్వర్ కి 71834 రూపాయల సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా సహాయం కోరిన ప్రతి ఒక్కరికి సాయం మంజూరు అవుతుందని అన్నారు. జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ నియోజకవర్గంలో ఎవరికైనా సహాయం అందించేందుకు ముందుంటారని అందులో భాగంగానే ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు కోట్లాది రూపాయలు తీసుకువస్తున్నారని వైద్యం చేయించుకున్న ప్రతి ఒక్కరికి సహాయం అందుతుందని నవీన్ అన్నారు. అన్ని రంగాలను అభివృద్ధి చేయడంలో టీడీపీ ప్రభుత్వం ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్, రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు జీనుమణి బాబు, రాజపూడి సొసైటీ చైర్మన్ ఉప్పలపాటి బుల్లెబ్బు, అభివృద్ధి కమిటీ డైరెక్టర్ భూపాలపట్నం ప్రసాద్, మండల తెలుగు యువత అధ్యక్షులు రాయి సాయి, బీసీ నాయకులు పిలా మహేష్, క్లస్టర్ ఇంచార్జి బస్తా చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నాయకుడు బాల చెన్నయ్య పార్థవదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

అధైర్య పడొద్దు కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది. ఎమ్మెల్యే



**యర్రగొండపాలెం అక్టోబర్ 22 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని బోయలపల్లి గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు బొమ్మాజీ బాల చెన్నయ్య ఇటీవలే గుండెపోటుకు గురై గుంటూరులో ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతు మరణించాడు.బాల చెన్నయ్య మరణ వార్త తెలుసుకున్న ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ బుధవారం బోయలపల్లి గ్రామంలో బాల చెన్నయ్య పార్థవదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.పార్టీ మంచి నాయకుడిని కోల్పోవడం బాధకరం అన్నారు.బాల చెన్నయ్య కుటుంబానికి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మూర్తిరెడ్డి,జట్పి టిసి చెదూరి విజయ్ బాస్కర్,నాయకులు జెబిల్,కందురి కాశీ విశ్వనాధ్,ఓబుల్ రెడ్డి,సుబ్బారెడ్డి,నరెడ్డి వెంకటరెడ్డి,రోసిరెడ్డి,హరి బాబు నాయక్,రాంబాబు,చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

# సీతంశెట్టి నగర్‌లో శుభ్రత కార్యక్రమానికి శ్రీకారం ౹ సర్పంచ్ మంగ బొజ్జయ్య ఆధ్వర్యంలో డ్రైనేజీ రిపేర్, చెత్త తొలగింపు



**గోకవరం మండలం, అక్టోబర్ 22 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం పరిధిలో సమాజాభివృద్ధి పట్ల శ్రద్ధ చూపుతూ, ప్రజా ఆరోగ్యాన్ని కాపాడే దిశగా గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీ మంగ బొజ్జయ్య ఆధ్వర్యంలో సీతంశెట్టి నగర్‌లో శుభ్రత కార్యక్రమాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పంచాయతీ సిబ్బంది, కార్మికులతో కలిసి అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థలో ఏర్పడిన బ్లాకులను తొలగించి మరమ్మతులు చేయించడం జరిగింది. దీతో పాటు సినిమా హాలు వీధి, దర్గా కొండ ప్రాంతం వద్ద పేరుకుపోయిన చెత్తను ఎత్తించి, పిచ్చి మొక్కలను తొలగించి మొత్తం ప్రాంతాన్ని పరిశుభ్రంగా మార్చారు. సర్పంచ్ బొజ్జయ్య మాట్లాడుతూ, "గ్రామ ప్రజల ఆరోగ్యం కోసం పర్యావరణ శుభ్రత అత్యంత ముఖ్యం. డ్రైనేజీ సక్రమంగా పనిచేయకపోతే వ్యాధులు వ్యాపిస్తాయి. అందుకే ప్రతి వారం గ్రామంలోని ప్రధాన వీధుల్లో శుభ్రతా కార్యక్రమాలు కొనసాగుతాయి," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది, స్థానిక ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ ప్రజలు సర్పంచ్ కృషిని ప్రశంసిస్తూ, "ఇలాంటి కార్యక్రమాలు తరచుగా నిర్వహిస్తే గ్రామం మరింత అందంగా మారుతుంది," అని అభిప్రాయపడ్డారు.

# సీఐని సన్మానించిన టిడిపి నేతలు



**యర్రగొండపాలెం అక్టోబర్ 22 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం నూతన బాధ్యతలు చేపట్టిన కే అజయ్ కుమార్ ను బుధవారం టిడిపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు పలువురు మాట్లాడుతూ యర్రగొండపాలెం పట్టణంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందన్నారు.ముఖ్యంగా ప్రజలు, వాహన చోదకులు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారన్నారు. శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ చేకూరి సుబ్బారావు, మండల కన్వీనర్ చిట్యాల వెంగల్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పెరుమాళ్ళ మల్లికార్జున, టీడీపీ నాయకులు పాలడుగు వెంకట కోట, మంత్రుల నాయక్, చేదేళ్ల నాగేశ్వరరావు, చెవుల అంజయ్య, యల్లయ్య, శ్రీశైల పత్తి నాయుడు,కంచర్ల సత్యనారాయణ గౌడ్, చేదురి గంగయ్య, యాపర్తి వీరయ్య,అచ్యుతరావు, తోట మహేష్ నాయుడు,షేక్ మస్తాన్ వలి (మ్యాక్స్),కంచర్ల వెంకటేశ్వర్లు గౌడ్,చేదూరి కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# పేకాట శిబిరంపై పోలీసుల దాడి,10 మంది పేకాటరాయుళ్ళు అరెస్ట్.



**ఆలమూరు,అక్టోబర్ 22(అఖండ భూమి న్యూస్):** బుధవారం ఆలమూరు పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు మండల కేంద్రం ఆలమూరు శివార్లో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో ఎస్సై జి నరేష్ ఆధ్వర్యంలో పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేసి 10 మంది పేకాటరాయుళ్ళను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ.3050/లు నగదును స్వాధీనం చేసుకున్నామని,వారిపై ఏపి గేమింగ్ యాక్ట్ సెక్షన్ 9(1) ప్రకారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేష్ తెలిపారు.ఎవరైనా చట్ట వ్యతిరేక,అసాంఘిక కార్యాకలాపాలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన శిక్షలు తప్పవని ఎస్సై నరేష్ హెచ్చరించారు.

## పేకాట శిబిరంపై పోలీసుల దాడి,10 మంది పేకాటరాయుళ్ళు అరెస్ట్.



**ఆలమూరు,అక్టోబర్ 22(అఖండ భూమి న్యూస్):** బుధవారం ఆలమూరు పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు మండల కేంద్రం ఆలమూరు శివార్లో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో ఎస్సై జి నరేష్ ఆధ్వర్యంలో పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేసి 10 మంది పేకాటరాయుళ్ళను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ.3050/లు నగదును స్వాధీనం చేసుకున్నామని,వారిపై ఏపి గేమింగ్ యాక్ట్ సెక్షన్ 9(1) ప్రకారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేష్ తెలిపారు.ఎవరైనా చట్ట వ్యతిరేక,అసాంఘిక కార్యాకలాపాలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన శిక్షలు తప్పవని ఎస్సై నరేష్ హెచ్చరించారు.

## రాఘవపట్నం గ్రామంలో భీమరాజు కుటుంబాన్ని పరామర్శించిన ముద్రగడ గిరిబాబు





**రౌతులపూడి అక్టోబర్ 22 (అఖండ భూమి న్యూస్):** రౌతులపూడి మండలం రాఘవ పట్నం గ్రామంలో వైసీపీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పర్యటించి నాయకులను కార్యకర్తలను కలిశారు. గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చెన్నాడ భీమరాజు తండ్రి ఇటీవల కాలంలో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు భీమరాజు కుటుంబానికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని ధైర్యం చెప్పారు.

## బాచన్పల్లి పల్లికొండ పాఠశాలల్లో ఎంఈఓ తనిఖీ



**బాల్కొండ నియోజకవర్గం అక్టోబర్ 22 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండల్ బాచన్పల్లి మరియు పల్లికొండ గ్రామాల్లో భీమ్గల్ విద్య అధికారి సామి పాఠశాలల్ని తనిఖీ చేయడం జరిగింది అక్కడ చదువుతున్న విద్యార్థులని మధ్యాహ్న భోజనం విషయాల్లో విద్యార్థులతో అడిగి తెలుసుకోవడం జరిగింది అక్కడ విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం జరిపి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రభుత్వం ఇచ్చిన మెనూ ప్రకారం విద్యార్థులని మధ్యాహ్న భోజనం ఇవ్వాలని అక్కడున్న వాడల్ని తెలిపారు విద్యార్థుల ఆరోగ్య విషయంలో ఎటువంటి జోక్యం రావద్దని ఉపాధ్యాలని చెప్పారు విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) స్థానిక ప్రాథమిక పాఠశాల బాచన్పల్లి, ఎస్సీ పల్లికొండ పాఠశాలలను సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాలల్లో అమలవుతున్న ఎఫ్ఎల్ఎన్ (%ఖీశీబఅఙఱశీఅఝశ్రీ రాశ్‌వతీషుఎ ఖఅ చీబఎవతీషుఎ%) విధానాన్ని పరిశీలించారు. విద్యార్థుల బోధన, హాజరు, పాఠశాల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. అలాగే మధ్యాహ్న భోజన (%వీణవీ%) నాణ్యతను తనిఖీ చేసి, మెనూ ప్రకారం భోజనం అందించాలని సిబ్బందికి సూచనలు ఇచ్చారు.

## అయ్యప్ప స్వామిని దర్శించుకున్న రాష్ట్రపతి...







**తిరువనంతపురం అక్టోబర్ 22. (అఖండభూమి న్యూస్):** కేరళ రాష్ట్రంలోని శబరిమలలో గల అయ్యప్పస్వామిని బుధవారం నాడు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శబరిమల చరిత్రలో ఒక చారిత్రాత్మకమైన ఆలయం అని అన్నారు. స్వామివారిని దర్శించుకోవడం సంతోషకరంగా ఉందని చెప్పారు. ఆమె దర్శనం కోసం వచ్చిన హెలిక్యాప్టర్ ల్యాండ్ అయిన వెంటనే పొంగడంతో హెలికాప్టర్ పక్కకు ఒరిగింది. వెంటనే హెలికాప్టర్ ను పక్కకు నెత్తిన పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది.....

## అన్నదానం మహాదానం



**సూర్యాపేట, అక్టోబర్ 22,(అఖండ బూమి న్యూస్ ):** అన్నదానం మహాదానమని అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షులు బెలిదె శ్రీనివాస్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో మాలాధారణ స్వాములకు 61 రోజుల పాటు నిర్వహించే నిత్య అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. దేవాలయంలో జరిగే అన్నప్రసాద వితరణను మాలాధారణ స్వాములు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్నదాత మనసాని నాగేశ్వర్ రావు-శ్రీదేవి దంపతులు, మణికంఠ సమత దంపతులు, ఆకాష్, మనసాని రామ్మూర్తి, చంద్రశేఖర్, బచ్చు శ్రీను, జటంగి రవి, గొట్టిముక్కుల శ్రీనివాస్ గురుస్వామి, జేపీటీ గురుస్వామి, శంకర్ గురుస్వామి, సంపత్ గురుస్వామి, అర్చకులు సతీష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డును తలపిస్తున్న భువనగిరి బస్టాండ్....



**భువనగిరి అక్టోబర్ 22. (అఖండభూమి న్యూస్):** అనునిత్యం వేలాది మంది ప్రయాణికుల రాకపోకలతో రద్దీగా ఉండే యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ లో పారిశుద్ధ్య పర్యవేక్షణ లోపం వలన డంపింగ్ యార్డ్ ను తలపిస్తుంది. బస్టాండ్ కు నడక మార్గంలో చెత్తకుప్ప నుండి దుర్వాసన వెదజల్లడంతో రాకపోకలు కొనసాగించేవారు అనేక ఇబ్బందులు గురవుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాల వలన దుర్గంధం విపరీతంగా వెదజల్లడంతో ప్రయాణికులు ముక్కు మూసుకోవాల్సిన పరిస్థితి నెలకొన్నది. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి బస్టాండ్ లో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించాలని డిమాండ్ చేస్తున్నారు....

## ఆడబిడ్డ పెళ్లిలకు ఆర్థిక సహాయం అందజేసిన బీర్ల





**ఆలేరు అక్టోబర్ 22.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామానికి చెందిన నెరెళ్ల బాలమణి స్వర్గీయ బాలనర్సయ్య ముదిరాజ్ ల కుమార్తె వివాహానికి బీర్ల ఫౌండేషన్ చైర్మన్ , ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల అనిత బుధవారం నాడు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆత్మకూరు ఎం మండలంలోని రాయిపల్లి గ్రామానికి చెందిన ఇంద్రాల లక్ష్మీ స్వామి దంపతుల కుమార్తె వివాహానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వధువుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

## శ్రీశైల దేవస్థానం శ్రీశైలంపాతాళగంగ ఏర్పాట్ల పరిశీలన





**శ్రీశైలం అక్టోబర్ 22 (అఖండ భూమి న్యూస్):** అక్టోబరు 22 నుంచి నవంబరు 21 వరకు కార్తీకమాసోత్సవాలు నిర్వహించబడనున్నాయి. భక్తుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని ఈ మాసోత్సవాలకు వివిధ విస్తృత ఏర్పాట్లు చేయబడుతున్నాయి. ఇందులో భాగంగా కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు పాతాళగంగ, గంగాధర మండపం, పుష్కరిణి తదితర ప్రదేశాలను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ కార్తీకమాసంలో భక్తులు అధికసంఖ్యలో పాతాళగంగలో పుణ్యస్నానాలాచరిస్తారని అన్నారు. పాతాళగంగ పరిసరాలను, పాతాళగంగమెట్లను, ఎప్పటికప్పుడు శుభ్రం చేయిస్తుండాలని పారిశుద్ధ్య విభాగపు అధికారులను ఆదేశించారు. పాతాళగంగలో ప్రమాదాలు జరగకుండా వుండేందుకు ఏర్పాటు చేసిన బ్యారికేడింగును ఎప్పటికప్పుడు పరిశీలిస్తుండాలన్నారు. పాతాళగంగలో ప్రమాదాలు జరగకుండా చూసేందుకు మరియు ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా దేవస్థానం ఈత నిపుణులను ఏర్పాటు చేసింది. ఈతనిపుణులు అందరు కూడా మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. అక్కడిపాతాళగంగ పరిసరాలలో మరియు మెట్ల వెంబడి అవసరం మేరకు మరిన్ని విద్యుద్దీపాలను ఏర్పాటు చేయాలన్నారు. శౌచాలయాలను నిరంతరం పరిశుభ్రంగా ఉండేవిధంగా నిర్వహిస్తుండాలని కూడా పారిశుద్ధ్య విభాగాన్ని ఆదేశించారు. తరువాత గంగాధర మండపం వద్ద నిర్వహించనున్న కోటిదీపోత్సవం ఏర్పాట్ల పై సంబంధీకులకు పలు సూచనలు చేశారు. గంగాధర మండపం నుంచి నందిమండపం వరకు కోటీదీపోత్సవానికి తగు ఏర్పాట్లు ఉండాలన్నారు.అదేవిధంగా పుష్కరిణీలో కూడా ప్రతీ సోమవారం మరియు పౌర్ణమినాటి జరిగే లక్షదీపోత్సవం పుష్కరిణీహారతి కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పాట్లన్నీ కూడా పకడ్బందీగా ఉండాలన్నారు. ఈ పరిశీలనలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు యం. నరసింహారెడ్డి, సహాయకార్యనిర్వహణాధికారి బి. మల్లికార్జునరెడ్డి, శ్రీశైలప్రభ సంపాదకులు డా. అనిల్‌కుమార్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఐ/సి పి. చంద్రశేఖరశాస్త్రి, పి.వి. సుబ్బారెడ్డి, సంబంధిత సిబ్బంది ఉన్నారు.

## గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో రాష్ట్ర 5వ మహాసభల పోస్టర్లు విడుదల



**బెల్లంపల్లి అక్టోబర్ 22(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండల్ మాల గురజాల గ్రామపంచాయతీలో బుధవారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్ యూనియన్, సిఐటియు,రాష్ట్ర ఐదో మహాసభల వాల్ పోస్టర్లు విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగాసిఐటియు బెల్లంపల్లి మండల కన్వీనర్ చల్లూరి దేవదాస్ మాట్లాడుతూ...ఈ మహాసభలు మహబూబాబాద్ జిల్లాలో ఈ నెల -24 -25 తేదీల్లో జరుగును,ఈ యొక్క మహాసభలకు ముఖ్య అతిథులుగా కామ్రేడ్ ఎం.సాయిబాబా సిఐటియు అఖిలభారత కోశాధికారి కామ్రేడ్ పాలడుగు భాస్కర్,సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొంటారు.తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ అందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క రాష్ట్ర ఐదో మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది . అదేవిధంగా,గత 30 సంవత్సరాలు నుండి గ్రామపంచాయతీలో పనిచేస్తున్నటువంటి గ్రామపంచాయతీ ఉద్యోగులు అలాగే సిబ్బందికి వారి యొక్క మనోభావాలు దెబ్బతీసే విధంగా గత ప్రభుత్వం తీసుకొచ్చిన 51 జిఓ ను రద్దు చేయాలి,అలాగే ప్రభుత్వము ఎలక్షన్ కాలం లోపల హామీ ఇచ్చినటువంటి గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు ఏదైతే మనకు హామీ ఉందో అదేవిధంగా కూడా చెల్లించాలని చెప్పేసి కోరుకుంటున్నామన్నారు.అలాగే సమాన పనికి సమాన వేతనం కూడా చెల్లించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ యొక్క కార్యక్రమానికి హాజరైన వారు గుమాస అశోక్ సిఐటియు నాయకులు తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ బెల్లంపల్లి మండల అధ్యక్షులు కామెరా శ్రీనివాస్,కోశాధికారి డోలే.మల్లికార్జున్, డి.సుమన్,సిహెచ్.తిరుపతి,రాజయ్య, కే.కృష్ణయ్య జి.మనోహర్,జి.ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు...

## పత్తి అమ్మకాల కోసం కపాస్ కిసాన్ యాప్ తప్పనిసరి....

### రైతులకు అవగాహన కల్పించిన వ్యవసాయ శాఖ అధికారులు....



**ఆలేరు అక్టోబర్ 22. (అఖండభూమి న్యూస్):** రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన తమ పత్తి పంటను విక్రయించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం రూపొందించిన కపాస్ కిసాన్ యాప్ ను వినియోగించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ రైతులకు సూచించారు. బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని టంగుటూరు గ్రామంలోని ఎఫ్ పి ఓ ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఆయన రైతులకు కేంద్ర ప్రభుత్వం రూపొందించిన కసాన్ కిసాన్ యాప్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పత్తి పంట అమ్మేందుకు ఈ పరికరం ద్వారా స్లాట్ బుక్ చేసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. స్లాట్ బుక్ చేసుకునే విధానంపై రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ పరికరం ద్వారా పత్తిని విక్రయించే రైతులు మిల్లులోకి తీసుకొని విక్రయించే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ భార్గవి, ఎఫ్ పి ఓ నిర్వాహకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు....

## విద్యుత్తు ప్రమాదంలో సెలూన్ షాప్ దగ్ధం....





**ఆలేరు అక్టోబర్ 22. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని వేణు కాంప్లెక్స్ పైన గల సెలూన్ షాప్ మంగళవారం రాత్రి విద్యుత్ ప్రమాదంలో కాలిపోయింది. ఆలేరు మండలంలోని గుండ్లగూడెం గ్రామానికి చెందిన బొప్పారపు కిష్టయ్య జీవనోపాధి కోసం ఆలేరు పట్టణంలోని వేణు కాంప్లెక్స్ పైన షాపును అద్దెకు తీసుకొని క్షవరవృత్తి చేస్తూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. మంగళవారం రాత్రి సమయంలో షాపులో మంటలు వస్తున్న సందర్భంగా గమనించిన ప్రజలు పోలీసులు, అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వడంతో వెంటనే అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పారు. అప్పటికే షాపు మొత్తం దగ్ధమైంది. ఈ ప్రమాదంలో దాదాపు పది లక్షల రూపాయల నష్టం జరిగిందని బాధితులు కిష్టయ్య చెప్పారు. సంఘటన విషయం తెలుసుకున్న పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యతో చరవాణిలో జరిగిన విషయాన్ని చెప్పి, ప్రభుత్వపరంగా నష్టపరిహారం చెల్లించేందుకు కృషి చేయాలని కోరారు. స్పందించిన ఆయన కిష్టయ్యతో మాట్లాడుతూ ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అధైర్య పడబుద్దని భరోసా ఇచ్చారు....

## గిరి ప్రదక్షణలో పాల్గొన్న ప్రభుత్వ విప్ దంపతులు, జిల్లా కలెక్టర్.











**యాదగిరిగుట్ట అక్టోబర్ 22.(అఖండభూమి న్యూస్):** శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి జన్మ నక్షత్రం అయిన స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకొని బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి (ఆలయం చుట్టూ) గిరిప్రదక్షిణలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కుటుంబ సభ్యులు, జిల్లా కలెక్టర్ హనుమంత రావులు పాల్గొన్నారు. అనంతరం కొండపైన గల స్వామివారి ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్వామివారి భక్తులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల







**యాదగిరిగుట్ట అక్టోబర్ 22.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని జంగంపల్లి, దాతర్ పల్లి గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం నాడు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రజా ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలుకు చేసేందుకు ఇప్పటికే అనేక చర్యలు తీసుకున్నారని చెప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి అవకతలకు పాల్పడకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు. ధాన్యం విక్రయం కోసం విక్రయ కేంద్రానికి వచ్చే రైతులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు....

## 18 నెలలుగా మిషన్ భగీరథ పైప్ లైన్ కు మరమ్మతులు చేయించని అధికారులు....

### అనారోగ్యంతో ప్రజలు....











**యాదగిరిగుట్ట అక్టోబర్ 22.(అఖండభూమి న్యూస్):** గత 18 నెలలుగా మిషన్ భగీరథ పైప్ లైన్ కు మరమ్మత్తులు చేయించకపోవడంతో గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని బిఆర్ఎస్ నాయకులు కర్రె చంద్రశేఖర్ చెప్పారు. బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్ట మండలంలోని మల్లాపూర్ గ్రామంలో ఆయన అఖండ భూమి న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ ఈ విషయమై గతంలో జిల్లా కలెక్టర్కు వినతిపత్రం ఇచ్చినప్పటికీ ప్రభుత్వ యంత్రాంగంలో ఎలాంటి కదలిక లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. గ్రామం మొత్తానికి సరఫరా మిషన్ భగీరథ పైప్లైన్ పగిలి లీకేజీ కావడంతో ప్రజలు మురుగునీరు తాగాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మురుగునీరు తాగడం వల్ల ప్రజలకు విష జ్వరాలు వచ్చే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత 18 నెలలుగా అధికారులు స్పందించక పోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. వెంటనే మిషన్ భగీరథ పైప్లైన్ కు మరమ్మత్తులు చేయించి, ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే గ్రామంలోని అన్ని రాజకీయ పార్టీలను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు....

## ప్రభుత్వ రంగ సంస్థలను చేజిక్కించుకోవడానికి ఎవరైతే నేమ్




**ఆలేరు అక్టోబర్ 22. (అఖండభూమి న్యూస్):** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం (తమ ప్రభుత్వం) చేపడుతున్న ప్రైవేటీకరణలో భాగంగా ప్రభుత్వ రంగ సంస్థలను తమ అనుయయులు అయిన అంబానీ, ఆదానిలకు కట్టబెడుతూ దేశ సహజ సంపదను, ప్రజాధనాన్ని భవిష్యత్తు తరాలకు అందకుండా చేస్తుందని ప్రతిపక్షాలు అనేక ఆరోపణలు గుప్పిస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వంలో ఎలాంటి మార్పు రాకపోగా అంబానీ, ఆదానీలకు ఇప్పటికే ఓడరేవులు, ఎయిర్ పోర్టులు, స్టీల్ ఫ్యాక్టరీలు, ప్రభుత్వ పరిశ్రమలను అప్పజెప్తూ దేశ సంపదను దోచిపెడుతుందని ఎన్ని ఆందోళనలు, ఆరోపణలు చేసినప్పటికీ తన వైపు కరిలో మార్పు రాకపోగా ప్రస్తుతం బ్యాంకులను ప్రైవేటు పరం చేయడానికి రంగం సిద్ధం చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ప్రైవేటీకరణ పేరుతో ప్రజల ఆస్తిని ఆదాని, అంబానీలకు చేస్తూ, వారికి ఆదాయ వనరులుగా తీర్చిదిద్దుకుంటే ప్రజల పరిస్థితి ఏమిటి?. వాళ్లు ప్రస్తుతం సూర్యులు కాగా ప్రభుత్వం పొద్దుతిరుగుడు పువ్వు గా ఉండి, ప్రజలు బిక్క ముఖం వేస్తూ, మౌనపేక్షకులుగా మిగిలారు. స్వతంత్రమా, నీవు పరతంత్రమేనా, ప్రజాస్వామ్యమా, నువ్వు హక్కుల హననమేనా, దేశమా ఏమి చేద్దాము దారి చూపించు....

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్





**బొమ్మలరామారం అక్టోబర్ 22. (అఖండభూమి న్యూస్):** ది భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలోని రామలింగంపల్లి గ్రామానికి చెందిన బొల్లంపల్లి మల్లారెడ్డి అనారోగ్యంతో ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బుధవారం నాడు మల్లారెడ్డి నివాసానికి వెళ్లి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మల్లారెడ్డి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

# నందివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన...



మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి..

కష్టపడి చదివి పదవ తరగతి లో మంచి ఫలితాలు సాధించాలి..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా: తాడ్వాయి మండలం , నందివాడ గ్రామంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 10 వ తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత అయ్యేలా సన్నద్ధం చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు . అదేవిధంగా పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచేలా చూడాలని, ప్రత్యేక తరగతులు నిర్వహించి చదువులో వెనుకబడిన వారిని గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని అన్నారు 10 వ తరగతిలో ఎంత మంది విద్యార్థులు చదువుతున్నారని సిలబస్ ఎంత వరకు పూర్తయిందని , తదితర ప్రధానో పాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. 10 వ తరగతి విద్యార్థుల చేత బోర్డు పై ఉన్న పదాలను చదివించారు. విద్యార్థులు అందరూ వార్షిక పరీక్షలకు సన్నద్ధం కావాలని 100% ఉత్తీర్ణత సాధించాలని, జిల్లాకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు అనంతరం %వీణవీ% (మధ్యాహ్న భోజనం) ను పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలనీ, నాణ్యత ప్రమాణాలు పాటించి మంచి ఆహారం అందించాలని, వంట చేసేటప్పుడు,వడ్డించేటప్పుడు శుభ్రత పాటించాలని అన్నారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, అదే విధంగా స్లాబ్ పై పేరుకుపోయిన చెత్త ను ఎప్పటికప్పుడు సానిటేషన్ వర్కర్సతో శుభ్రం చేయించాలని పేర్కొన్నారు కలెక్టర్ వెంట డీఈవో రాజు, ఎంఈఓ రామస్వామి, ఎమ్మార్వో శ్వేత, ఎంపీడీవో సయ్యద్ సాజిద్ అలీ , ఎంపీ డి ఓ సవిత రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మేడారం రోడ్ల అభివృద్ధికి 91 కోట్లు....

నాలుగు లైన్లుగా రోడ్ల విస్తరణ....



**మేడారం అక్టోబర్ 22. (అఖండభూమి న్యూస్):** మేడారం మహా జాతరకు రెండు తెలుగు రాష్ట్రాల నుండే కాక అనేక రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద ఎత్తున రావడం ఆనవాతిగా వస్తుంది. కోటి మందికి పైగా భక్తులు అమ్మలను దర్శించుకుని, మొక్కలు చెల్లించుకుంటారు. వచ్చే సంవత్సరంలో జరిగే మేడారం జాతరను పురస్కరించుకొని, భక్తుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం మేడారంలో రోడ్ల విస్తరణ, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు వంటి పనులను నిర్వహించేందుకు సిద్ధం అయ్యింది. ఈ క్రమంలో మేడారంలో రోడ్ల అభివృద్ధి కోసం ప్రభుత్వం 91 కోట్ల రూపాయలను కేటాయించింది. ఈ మొత్తంలో ఆర్టీసీ బస్టాండ్ నుండి జంపన్న వాగు మీదుగా తూపం వరకు ఉన్న రెండు వరసల రోడ్లను నాలుగు లైన్ల వరుసగా విస్తరించేందుకు చర్యలు తీసుకుంది. అలాగే లో లెవెల్ బ్రిడ్జిల స్థానంలో హై లెవెల్ వంతెనలను నిర్మించబోతున్నారు. ఈ పనులను మరో రెండు నెలల్లో (డిసెంబర్ 31 నాటికి) పూర్తిచేయాలని ప్రభుత్వము లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగుతుంది. మేడారం మహా జాతర సందర్భంగా కేవలం నాలుగు రోజులలోనే కోటి మందికి పైగా భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారు. మేడారం ఆర్టీసీ బస్టాండ్ నుండి తూపం వరకు సుమారు మూడు కిలోమీటర్ల వరకు రోడ్లమీద భక్తుల రద్దీ విపరీతంగా ఉంటుంది. ప్రస్తుతం ఈ రోడ్డు రెండు వరసగా ఉండడంతో మధ్యలో డిబేర్లు లేకపోవడం వలన ట్రాఫిక్ సమస్య విపరీతంగా ఉంటుంది. అమ్మవార్లను దర్శించుకునేందుకు వీఐపీ వాహనాలు, అంబులెన్సు, పోలీసుల వాహనాలు సులభంగా ప్రస్తుతం వెళ్లలేని పరిస్థితి ఉంది. ఈ సమస్యను అధిగమించడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకొని వచ్చే సంవత్సరం 2026 మహా జాతర నాటికి రోడ్ల ను నాలుగు వరుసలుగా విస్తరించి, రోడ్ల మధ్యలో సెంట్రల్ లైటింగ్ వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని రోడ్డుకు ఇరువైపులా రెండు మీటర్ల వెడల్పుతో మురుగు కాలనీ కూడా నిర్మించనున్నారు. ఈ పనుల కోసం 27.5 కోట్ల రూపాయలను కేటాయించారు. రోడ్లు భవనాల శాఖ మేడారం జాతర కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడడం కోసం రోడ్ల అభివృద్ధి చేపట్టింది. తాజాగా ప్రభుత్వం ఇందుకోసం 91 కోట్లను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇంకా గొప్పగా వాడుతున్నారు ఈ మొత్తంలో 12 కోట్లతో ఇల్లందు, పాకాల మధ్య ఉన్న రెండు లైన్ల రోడ్డును నాలుగు లైన్లుగా విస్తరించేందుకు, తాడువాయి, నార్లాపూర్ మధ్య ఉన్న నాలుగు లో లెవల్ బ్రిడ్జిల స్థానంలో హై లెవెల్ బ్రిడ్జిలను నిర్మిస్తారు. భూపాలపల్లి, వస్త్ర రోడ్డుపై మెట్ల గూడెం దగ్గర ఒక మైనర్ బ్రిడ్జిని, అదే రోడ్డులో 22.810 కిలోమీటర్ల వద్ద ఉన్న లో లెవెల్ కాజువేను హై లెవెల్ బ్రెజిల్ గా మార్చనున్నారు. మేడారం సెంట్రల్ లైటింగ్ కోసం కూడా భారీ నిధులు కేటాయిస్తూ, రోడ్లు బోనాల శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. మేడారం వచ్చే అన్ని రోడ్లను అభివృద్ధి చేయనున్నారు. ఈ పనులన్నింటిని ప్రభుత్వం టెండర్లకు పిలిపించింది. డిసెంబర్ 31 నాటికి ఈ అభివృద్ధి పనులను పూర్తిచేసేలా అధికారులు కార్యాచరణ రూపొందించి, ముందుకు సాగుతున్నారు....

# దేవాలయాలు అభివృద్ధి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందంజలో ఉంది..!

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ..









**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 (అఖండ భూమి న్యూస్):** దేవాలయాల అభివృద్ధి చేయడంలో కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ముందంజలో ఉందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్, జహీరాబాద్ ఎంపీ సురేష్ హెడ్కర్ లు అన్నారు. బుధవారం కామారెడ్డి జిల్లా దిక్కనూరు మండల కేంద్రంలోని శ్రీ సిద్ధి రామేశ్వర ఆలయం కమిటీ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథులుగా హాజరై . ఆలయ కమిటీ అధ్యక్షుడు తాటిపాముల లింబాద్రి, ఉపాధ్యక్షుడు అందే దయాకర్ రెడ్డి, డైరెక్టర్లు సింగారపు నరసమ్మ, నీల అంజయ్య, అడుగు అమృత, సామ సంతోష్ రెడ్డి, ముత్తన్న, ఓట్ల కిష్టయ్య, నాగార్తి రమేష్ రెడ్డి, గుడిసె నారాయణ, లుంగీ బాగయ్య, మోకాళ్ళ బాపురెడ్డి, చికోటి ప్రభాకర్, అక్కు కార్తీక్ లను ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ మాట్లాడుతూ. బిక్కనూరు సిద్ధ రామేశ్వర ఆలయం చాలా పురాతనమైనది. ఈ ఆలయం రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు వచ్చిందన్నారు. ఈ ఆలయం కామారెడ్డి నియోజకవర్గంలో ఉండటం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఆలయ కమిటీ అభివృద్ధి వారు నిజాయితీగా ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆలయం కు నా వంతు కృషి ఎప్పుడూ ఉంటుందని ఆయన అన్నారు. పదిహేను లక్షల నిధులతో ఆలయం మరింత అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్టి ఆలయ అభివృద్ధికి నా వంతుగా 5 లక్షల రూపాయలు ఇస్తున్నట్లు తెలిపారు. ఆలయం అభివృద్ధికి ప్రతి ఒక్కరికి తోడ్పాటు ఉండాలని ప్రతి ఒక్కరి సహకారంతోనే ఆలయం మరింత అభివృద్ధి చెందుతుందని అభివృద్ధి కోసం ఆలయ కమిటీ వారు పక్కా ప్రణాళికతో ఆలయం అభివృద్ధికి శ్రీకారం చుట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు కైలాస శ్రీనివాస్, గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మహమ్మద్ ఇలియాస్, ఎడ్ల రాజు రెడ్డి, భీమ్ రెడ్డి, గూడెం శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు, లక్ష్మీ రాజా గౌడ్, బలియాల సుదర్శన్, గోనె శ్రీనివాస్, దేవరాజ్ గౌడ్, ఇంద్రసేనారెడ్డి, లింగారెడ్డి, ఐరన్ సందీప్, గంగా ప్రసాద్, నరసింహారెడ్డి, అంతంపల్లి సుధాకర్ రెడ్డి, గుడుగుల శ్రీనివాస్, నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తాజా బాబా సేవ సమితి వ్యవస్థాపక అధ్యక్షునికి ఘనసన్మానం



**బెల్లంపల్లి అక్టోబర్ 22(అఖండ భూమి న్యూస్ ):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి 28వ వార్డు ప్రజల ఆధ్వర్యంలో బుధవారం తాజ్ బాబా సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఉస్మాన్ చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించిన రెవెన్యూ మినిస్టర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా తెలంగాణ కీర్తి అవార్డు అందుకున్న బెల్లంపల్లి పట్టణానికి చెందిన తాజ్ బాబా సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఉస్మాన్ పాషను ఘనంగా పూలమాల శాలువాతో సత్కరించుకోవడం జరిగింది.అనంతరం 28వ వార్డ్ ప్రజలు మాట్లాడుతూ..తాజ్ బాబా సేవ సమితి గత కొన్ని సంవత్సరాల నుంచి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ బెల్లంపల్లి పట్టణానికి కీర్తి పురస్కార్ అవార్డు తెలంగాణ రెవెన్యూ సిస్టర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి అవార్డు తీసుకున్నందుకు గాను 28వ వార్డ్ ప్రజలందరూ సంతోషిస్తూ తాజ్ బాబా సేవ సమితి చేస్తున్న సేవా కార్యక్రమాలు కన్నాల ప్రజలందరి సహాయ సహకారాలు ఉంటాయని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో 28వ వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

జిల్లా కలెక్టర్ హనుమంతరావు హెచ్చరిక...



**రామన్నపేట అక్టోబర్ 22. (అఖండభూమి న్యూస్):** విధుల పట్ల ఎవరు నిర్లక్ష్యం వహించిన సహించేది లేదని జిల్లా కలెక్టర్ హనుమంతరావు హెచ్చరించారు. బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులతో కాసేపు సరదాగా గడిపి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠ్యాంశాల బోధన, పాఠశాలలో మౌలిక వసతులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు....

# కోదండరాంతో భేటీ అయిన మహేష్ కుమార్....



**హైదరాబాద్ అక్టోబర్ 22. (అఖండభూమి న్యూస్):** జూబ్లీహిల్స్ శాసనసభ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి టీజేఎస్ మద్దతుపై బుధవారం నాడు హైదరాబాదులోని తెలంగాణ జన సమితి పార్టీ కార్యాలయానికి టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ అధ్యక్షులు కోదండరాంతో భేటీ అయిన అనంతరం మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావంలో కోదండరాం పాత్ర చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. నిస్వార్థంగా, నిజాయితీగా రాష్ట్ర సాధన కోసం కోదండరాం కృషి చేశారని కొనియాడారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలన ఎలా గాడి తప్పిందో ప్రజలకు వివరించేందుకు చేసిన పోరాటం వెలకట్టలేని దని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రావడానికి కోదండరాం చేసిన కృషి, సహకారం ఎన్నటికీ మరువమని చెప్పారు. ఉద్యోగ నియమక రూపకల్పనలో కోదండరాం సలహాలను, సూచనలు ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. ప్రజల ఆకాంక్షలు, ఆశయాలకు అనుకూలంగా ప్రజాపాలన కొనసాగుతుందని స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికలో మద్దతు పోరామని తెలిపారు. యువకుడైన నవీన్ యాదవ్ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సిపిఐ, సిపిఎం, ఎంఐఎం పార్టీల తరహాలోనే టీజేఏసీ మద్దతు కోరామని చెప్పారు. కేంద్రమతి స్థాయిలో ఉండి బండి సంజయ్ ఏం మాట్లాడుతున్నారో అర్థం కావడంలేదని అన్నారు. కేంద్ర మంత్రి స్థాయి వ్యక్తి నోటికి వచ్చినట్లు మాట్లాడడం బాధాకరమని చెప్పారు. మత విదేశాలు రెచ్చగొట్టి, సెంటిమెంటు రాజేసి, రాజకీయ లబ్ధి పొందేందుకు బిజెపి నేతలు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మతవాద శక్తులకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆయన ప్రజలను కోరారు. మిత్రపక్షాలకు ఇచ్చిన హామీలను, మాటను నిలబెట్టుకుంటామని స్పష్టం చేశారు.

# గట్టుప్పల్ పోలీస్ స్టేషన్లో ఘనంగా అమరవీరుల సంస్కరణ దినోత్సవం..!!



**గట్టుప్పల్ మండలం అక్టోబర్ 22 (అఖండ భూమి న్యూస్):** నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం, గట్టుప్పల్ మండల కేంద్రంలో రక్షక భట నిలయం గట్టుప్పల్ రూలర్ పోలీస్ స్టేషన్ లో అమరవీరులు అయినటువంటి పోలీసులకు దేశానికి ఎన్నో సేవలు చేసి వారు ప్రాణ త్యాగాలు అర్పించినారు వారిని తలుచుకుంటూ గట్టుప్పల్ రూలర్. పోలీస్ స్టేషన్లో అమరవీరుల సంస్కరణ దినోత్సవం రోజు వారికి పుష్పాంజలు ఘటించి గౌరవంగా నివాళులు అర్పించడం జరిగింది,ఈ కార్యక్రమంలో గట్టుపల్ సబ్ ఇన్స్పెక్టర్,సంజీవరెడ్డి ఏఎస్ఐ,రుద్ర పూరి ఆంజనేయులు రైటర్ వెంకటేశం అఫ్రీన ప్రసాద్,పోలీస్ డిపార్ట్మెంట్ అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది అదేవిధంగా ఎస్సై సంజీవరెడ్డి మాట్లాడుతూ గట్టుపల్ మండలం ప్రజలందరికీ ఎల్లవేళ అందుబాటులో ఉంటూ వారి సమస్య పిటిషన్ ఇచ్చిన వెంటనే ఎంతటి పెద్ద సమస్య అయినా శాంతి భద్రతలతో,సమన్వయంగా ఆ సమస్యను పరిష్కారం చేస్తూ ప్రజలందరికీ ఎల్లవేళ,అందుబాటులో ఉంటానని గట్టుపల్లి మండలం ప్రజలకు చిన్న సమస్య అయినా శాంతిభద్రతలతో పరిష్కారం చేస్తాను అని తెలియజేయడం జరిగినది జైహింద్ జై భారత్...

# అయ్యప్ప ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి ఉంటుంది

జపాన్ శాస్త్రవేత్త పైడి ఎల్లారెడ్డి





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 (అఖండ భూమి న్యూస్):** ఎల్లారెడ్డి డివిజన్ కేంద్రంలో నిర్మించిన శ్రీశ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప ఆలయ అభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా, భక్తునిగా తన వంతు కృషి చేస్తానని జపాన్ శాస్త్రవేత్త, బీజేపీ రాష్ట్ర నేత డాక్టర్ పైడి ఎల్లారెడ్డి తెలిపారు. బుధవారం ఆయన అయ్యప్ప ఆలయానికి మరుగుదొడ్లు, బాత్ రూమ్ ల నిర్మాణానికి భూమి పూజ చేసి, మొదటి విడతగా రూ.50 వేలు ఆలయ కమిటీ చైర్మన్ పద్మ శ్రీకాంత్ కు అందజేశారు. అన్నదానం కార్యక్రమానికి కూడా తన తోడ్పాటు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఆనంతరం అయన అయ్యప్ప ఆలయంలో ప్రతీ బుధవారం జరిగే అన్నప్రసదా వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అయ్యప్ప స్వామికి అన్నప్రసాదం ఆలయ పూజారి శ్రీనివాస్ రావుతో పెట్టించి పూజలు చేసి, స్వయంగా భక్తులకు ఆయనే వడించారు. అనంతరం అన్నప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ పద్మ శ్రీకాంత్, వైస్ చైర్మెన్ కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజేందర్ నాథ్, ప్రతినిధులు గురుస్వామి చంద్రం, ఆకుల కిష్టయ్య, పప్పు వెంకటేశం, ప్యాలల రాములు, నవీన్, బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు నర్సింలు, బీజేపీ సీనియర్ నేతలు దేవేందర్, బాలకిషన్, రాజేశ్వర్, కాశినాథ్, ప్రసాద్, అల్లం పండరి బీజేపీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసే వారికి గుండె జబ్బులు వచ్చే అవకాశాలు తక్కువ..!

ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు..




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో అనీమియా వ్యాధితో బాధపడుతున్న మంజుల కు అత్యవసరంగా బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో సింగరాయపల్లి గ్రామానికి చెందిన అన్నెబోయిన ప్రశాంత్ మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి సకాలంలో రక్తాన్ని అందజేసి ప్రాణదాతగా నిలవడం జరిగిందని ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ రక్తదానం పట్ల అవగాహనను పెంపొందించుకోవాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సర్వేల ప్రకారం రక్తదానం చేసే వారికి గుండె జబ్బు క్యాన్సర్ కొలెస్ట్రాల్ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయని తెలియజేయడం జరిగిందని రక్తదానం చేయడం అంటే తోటి వారి ప్రాణాలను కాపాడమే కాకుండా మన ప్రాణాలను కూడా కాపాడుకోవచ్చునని అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని అన్నారు,రక్తదానానికి ముందుకు వచ్చిన రక్తదాతకు అభినందనలు తెలిపారు.

# మృతుని కుటుంబానికి బియ్యం అందజేసిన బీర్ల ఫౌండేషన్



**యాదగిరిగుట్ట అక్టోబర్ 22. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని చిన్న కందుకూరు గ్రామానికి చెందిన వడ్లకొండ నరహరి ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత బుధవారం నాడు కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. అనంతరం బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మృతుని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

# బస్సుల కోసం ప్రయాణికుల ఎదురుచూపులు....



**భువనగిరి అక్టోబర్ 22. (అఖండభూమి న్యూస్):** నిరంతరం వేలాదిమంది ప్రయాణించే యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ లో సమయానికి బస్సులు రాక తమ గమ్యానికి చేరేందుకు ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా కేంద్రం నుండి వెళ్లే బైపాస్ ద్వారా బస్సులు వెళ్లడంతో ప్రయాణికులు గంటలు తరబడి బస్సుల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొన్నది. ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి, బైపాస్ నుండి వెళ్లే బస్సులను పట్టణానికి తీసుకురావాలని ప్రయాణికులు కోరుతున్నారు.....

# ఘనంగా బిఆర్ఎస్ నాయకుని జన్మదిన వేడుకలు....



**ఆలేరు అక్టోబర్ 22. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు పట్టణ బిఆర్ఎస్ ఉపాధ్యక్షులు సరాబ్ సంతోష్ జన్మదిన వేడుకలను బుధవారం నాడు బిఆర్ఎస్ ఘనంగా నిర్వహించారు. ముందుగా సంతోష్ కుమార్ ను శాలువాలతో సన్మానించి, కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ సంతోష్ కుమార్ మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని భగవంతున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బీజని మధు కుమార్, జింకల రామకృష్ణ యాదవ్, పంతం కృష్ణ, బీజని బాలరాజు, గంగాధరి సుధీర్ కుమార్, కుతాటి అంజన్ కుమార్, బెదరకోట దుర్గేష్, గోరేమియా, తదితరులు పాల్గొన్నారు....

# హార్దిక శుభాకాంక్షలు తెలిపిన : గట్టుప్పల్ మండలం ఎస్సీ విభాగం అధ్యక్షులు భీమనపల్లి లింగస్వామి..!!



**అక్టోబర్ 22 (అఖండ భూమి న్యూస్):** ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) ఎస్సీ విభాగం జాతీయ కోఆర్డినేటర్ గా మోత్కూరు మండలం వాసి అయినటువంటి, మాదిగ పులిబిడ్డ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం అన్న ఎస్సీ విభాగం జాతీయ కోఆర్డినేటర్ గా నియమితులైనందుకు వారికి హార్దిక శుభాకాంక్షలు,తెలియజేస్తూ,రాహుల్ గాంధీ,ఏఐసీసీ అధ్యక్షులు గౌరవనీయులైన శ్రీ మల్లికార్జున ఖర్గే, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పెద్దలందరికీ,గట్టుప్పల్ మండల ఎస్సీ విభాగం అధ్యక్షులు భీమనపల్లి లింగస్వామి వారికి కృతజ్ఞతలు తెలిపారు..

# ఎస్సీ విభాగం జాతీయ కోఆర్డినేటర్ గా నియమితులైన ప్రీతం అన్నకు శుభాకాంక్షలు తెలిపిన : కురుపాటి గణేష్..!!



**అక్టోబర్ 22 (అఖండ భూమి న్యూస్):** ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఏఐసీసీ ఎస్సి విభాగం జాతీయ కోఆర్డినేటర్ గా నియమితులైన ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం అన్నగారికి హృదయపూర్వక హార్దిక శుభాకాంక్షలు, తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు కురుపాటి గణేష్ తెలిపారు.. ఈ అవకాశం కల్పించిన ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే రాహుల్ గాంధీ, తదితరులకు నాగరిగారి ప్రీతం కృతజ్ఞతలు తెలిపారు..

అఖండ భూమి

గురువారం 23-10-2025

## 400 నగరాలకు స్విగ్గీ విస్తరణ
## పది నిమిషాల ఫుడ్ డెలివరీ సేవల విస్తరణ..!




ఆన్ లైన్ ఫుడ్ డెలివరీ అగ్రిగేటర్ల మధ్య రోజురోజుకు పోటీ పెరుగుతోంది. బెంగళూర్ కేంద్రంగా కస్టమర్లకు ఫుడ్ డెలివరీ సేవలందిస్తున్న యాప్ 'స్విగ్గీ ' తన సేవలను విస్తరిస్తోంది. తన పది నిమిషాల ఫుడ్ డెలివరీ సర్వీస్ 'బోల్ట్' సేవలను దేశంలోని 400 పై చిలుకు నగరాలకు విస్తరిస్తున్నట్లు సోమవారం ఓ ప్రకటనలో తెలిపింది. తొలి దశలో బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, న్యూఢిల్లీ, ముంబై, పుణె నగరాల్లో స్విగ్గీ తన బోల్ట్ సేవలను ప్రారంభించింది. క్విక్ కామర్స్ డార్క్ స్టోర్స్ గల జెప్టో గత నెలలో లిమిటెడ్ ఫుడ్ ఐటమ్స్ తో కేఫ్ బిజినెస్ ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. బెంగళూరులోనే స్విష్' అనే పది నిమిషాల ఫుడ్ డెలివరీ యాప్.. బెంగళూరు నగర పరిధిలోనూ, ఇతర ప్రథమ శ్రేణి నగరాల్లో సేవల విస్తరిస్తోంది. ఇందుకోసం ఎసెల్ నుంచి 20 లక్షల డాలర్ల సీడ్ ఫండ్ సేకరించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో బోల్ట్ సేవలకు ఆదరణ ఎక్కువగా ఉంటుందని స్విగ్గీ వెల్లడించింది. తర్వాత హర్యానా, తమిళనాడు, గుజరాత్, పశ్చిమ బెంగాల్, రాజస్థాన్, పంజాబ్ రాష్ట్రాల పరిధిలో బోల్ట్ సేవలకు కస్టమర్ల నుంచి ఆదరణ ఉందని వివరించింది. తక్కువ సమయంలో తయారయ్యే ఆహార పదార్థాలను మాత్రమే బోల్ట్ కింద డెలివరీ చేస్తామని స్విగ్గీ తెలిపింది. ఈ తరహా ఆర్డర్లకు ప్రాధాన్యం ఇచ్చే విధంగా సంబంధిత రెస్టారెంట్లతో భాగస్వామ్య ఒప్పందాలు కుదుర్చుకుంటున్నట్లు వివరించిది. డెలివరీ బాయ్స్ భద్రతను దృష్టిలో పెట్టుకుని సాధారణ, బోల్ట్ ఆర్డర్ల డెలివరీ గురించి తెలియజేయడం లేదని పేర్కొంది. ప్రస్తుతం రెండు కి.మీ పరిధిలో మాత్రమే బోల్ట్ సేవలను పరిమితం చేశామని, భవిష్యత్ లో విస్తరిస్తామని వివరించింది. ఈ బోల్ట్ ఆర్డర్ల డెలివరీ కోసం డెలివరీ బాయ్స్‌కు ఎటువంటి అదనపు ప్రోత్సాహకాలు ఇవ్వట్లేదని స్పష్టం చేసింది.

## దోమకొండ లో ప్రారంభమైన జిల్లా స్థాయి అర్చరి పోటీలు..!





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని స్థానిక గడికోటలో జిల్లా స్థాయి ఆర్సరీ పోటీలను ఎస్సై స్రవంతి, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, అర్చరి జఎల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తీగల తిరుమల గౌడ్ లు బుధవారం ప్రారంభించారు. క్రీడాకారులకు కరచాలనం చేసి అనంతరం ఆటలను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ. ఆర్చరీలో గ్రామీణ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు, రాష్ట్రస్థాయి నుండి, జాతీయ అంతర్జాతీయ స్థాయి వరకు పోటీలో నిలుస్తున్న క్రీడాకారులను అభినందించారు. అండర్ 14, అండర్ 17 విభాగంలో శ్రీకాంత్, రేహాన్, రామ్ చరణ్, బాలికల విభాగంలో ప్రీతి, శ్రీవర్షణ, సహస్ర, అండర్ టెన్ విభాగంలో, రాజేందర్, దీక్షిత, రిత్విక్, స్నేహిత్, అండర్ 17 విభాగంలో ఇందు, సుమంత్, కాంపౌండ్ విభాగంలో కృష్ణ, సాయి, ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జిల్లాస్థాయి క్రీడాల్లో క్రీడాకారులు రాష్ట్రస్థాయికి హార్వత సాధించడంపై అభినందించారు. ఈ పోటీలకు సహకరించిన కామినేని, కోచ్ ప్రతాప్ దాసులను అభినందించారు.

## కనగల్: కృష్ణానీటి కోసం ఎస్ఎల్ బిసి పైపులైన్ పరిశీలన..!!



**కనగల్ మండలం..అక్టోబర్ 22 (అఖండ భూమి న్యూస్):** నల్గొండ జిల్లా కనగల్ మండలం కురంపల్లి ఎస్ఎల్ బిసి మెయిన్ కెనాల్ నుంచి కోటయ్య గూడెం మాదన్న చెరువుకు పైపులైన్ ద్వారా కృష్ణానీటిని లిఫ్ట్ చేసి నింపాలని అక్టోబర్ 17న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి స్థానికులు విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన ఇరిగేషన్ శాఖ ఏఈ ఈ రఘు బుధవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కొరిమి ఓంకారం, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చండూరు, మాజీ సర్పంచులు ఆంజనేయులు, మేకల యాదయ్య పాల్గొన్నారు.

## సునీత గెలుపు కోసం విస్తృత ప్రచారం నిర్వహిస్తున్న బిఆర్ఎస్ నేతలు...





**ఆలేరు అక్టోబర్ 22. (అఖండభూమి న్యూస్):** హైదరాబాదులోని జూబ్లీహిల్స్ శాసనసభకు జరుగుతున్న ఉప ఎన్నికలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాగంటి సునీత గోపీనాథ్ ను గెలిపించి, రాష్ట్రంలోని ప్రజా వ్యతిరేక ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ ప్రజలను కోరారు. బుధవారం నాడు జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని బోరబండ డివిజన్ బూత్ స్థాయి నాయకుల సమావేశానికి ఆయన మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్, రమావత్ రవీందర్ కుమార్, నోముల భగత్, ఎమ్మెల్సీ లతో కలిసి హాజరై మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు....

# అనుమానాస్పద స్థితిలో మహిళా హత్య..!



### వెల్దుర్తి పట్టణంలో కలకలం
### ఇల్లీగల్ రిలేషన్ కోణంలో పోలీసులు దర్యాప్తు
### సీఐ మధుసూదన్ రావు, ఎస్సై జి. అశోక్ సంఘటనా స్థలంలో విచారణ

**వెల్దుర్తి, అక్టోబర్ 22 (అఖండ భూమి):** వెల్దుర్తి పట్టణం మిట్టమధ్యాహ్నం హత్య ఘటనతో ఒక్కసారిగా షాక్‌కు గురైంది. పట్టణంలోని ఒక ఇంటిలో ఉజ్మా (36) అనే మహిళ అనుమానాస్పద స్థితిలో మృతిచెందింది. మృతురాలికి భర్తతో పాటు నలుగురు పిల్లలు ఉన్నారని పోలీసులు తెలిపారు. సమాచారం అందిన వెంటనే వెల్దుర్తి సీఐ మధుసూదన్ రావు, ఎస్సై జి. అశోక్ సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ ప్రారంభించారు. మృతురాలి పక్కన కొడవలి కనిపించడం పలు అనుమానాలకు దారితీస్తోంది. ఇల్లీగల్ కాంటాక్ట్ కారణంగా ఈ మర్డర్ జరిగి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. మహిళ మరణంపై కుటుంబ సభ్యులు, స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. కుటుంబ సభ్యుల విచారణ మేరకు వెల్దుర్తి పట్టణానికి చెందిన షేక్ మున్న పై అనుమానాలు వ్యక్తం చేస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలుపుతున్నట్లు సమాచారం.

**?? మర్డర్ వెనుక మిస్టరీ ఏంటి..?**

పోలీసులు ఫోరెన్సిక్ టీంను పిలిపించి సాక్ష్యాలు సేకరిస్తున్నారు. మృతురాలి ఫోన్ రికార్డులు, వ్యక్తిగత సంబంధాలపై దర్యాప్తు కొనసాగుతున్నట్లు సమాచారం. గతంలో ఇంటిపై కూడా మున్నా అనే వ్యక్తి దాడి చేసినట్లు సమాచారం పోలీసులకు అందినట్లు తెలుస్తోంది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

# మతమార్పిడి చట్టాలపై దేశవ్యాప్తంగా చర్చ తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు మౌనంగా ఎందుకు..?

### రాజస్థాన్ లో రాబోయే మతమార్పిడి చట్టం కఠిన నిబంధనలతో సంచలనానికి దారితీస్తోంది.

### అఖండ భూమి ప్రత్యేక కథనం...






**న్యూ ఢిల్లీ అక్టోబర్ 22 (అఖండ భూమి న్యూస్) :** దేశవ్యాప్తంగా మతమార్పిడి నియంత్రణ చట్టాలు ఇప్పటికే పది రాష్ట్రాలలో అమలులో ఉన్నాయి. తాజాగా రాజస్థాన్ ప్రభుత్వం 78 సంవత్సరాల చట్టపరమైన విశ్లేషణల తర్వాత కొత్తగా రూపొందిస్తున్న మతమార్పిడి నిరోధక చట్టంలో కఠిన శిక్షలు, భారీ జరిమానాలు, వారెంట్ లేని అరెస్టులు వంటి నిబంధనలు ప్రవేశపెట్టింది.

ఈ చట్టం ప్రకారం

మతమార్పిడికి పాల్పడితే జీవిత ఖైదు శిక్ష విధించబడుతుంది.

ఇది నాన్-బెయిలబుల్ సెక్షన్ కిందికి వస్తుంది.

వారెంట్ లేకుండానే పోలీసులు అరెస్టు చేయగలరు.

?10 లక్షల రూపాయల వరకు జరిమానా, జైలు శిక్ష విధించే అవకాశం ఉంది.

ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులను బలవంతంగా మతమార్పిడికి గురి చేసినట్లయితే ు ?27 లక్షల జరిమానా, జీవిత ఖైదు శిక్ష.

జైలుకి వెళ్లి వచ్చిన తర్వాత కూడా మతమార్పిడికి పాల్పడితే %- ?%50 లక్షల జరిమానా, జీవిత ఖైదు శిక్ష తప్పదు.

"పెళ్లిళ్ల కోసం మతమార్పిడి %-% కఠిన శిక్షలు తప్పవు"

కొంతమంది పెళ్లిళ్ల పేరుతో మత మార్పిడి చేస్తున్న సందర్భాలు పెరుగుతున్నాయి. దీనిపై రాజస్థాన్ చట్టంలో 'కన్వర్షన్ మ్యారేజ్' కింద ప్రత్యేక శిక్షలు ఉండనున్నట్లు అధికారులు తెలిపారు. పరిశీలకుల అభిప్రాయం ప్రకారం, ఈ చట్టం సామాజిక సమతౌల్యాన్ని కాపాడేందుకు కీలకంగా మారనుంది. తెలుగు రాష్ట్రాలు మాత్రం మౌనం... హిందూ సంఘాల ప్రశ్నలు!



ఇక ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో మాత్రం మతమార్పిడి నిరోధక బిల్లుపై ఎలాంటి చర్చ జరగకపోవడం భక్త వర్గాలు, హిందూ సంఘాలను ఆందోళనకు గురిచేస్తోంది. "దేశంలోని పది రాష్ట్రాలు మతమార్పిడి నియంత్రణ చట్టాలను అమలు చేస్తున్నా, తెలుగు రాష్ట్రాల అసెంబ్లీల్లో మాత్రం బిల్లు ఎందుకు ప్రవేశపెట్టడం లేదు?" అని హిందూ సంఘాలు ప్రభుత్వాలను ప్రశ్నిస్తున్నాయి. వీరి అభిప్రాయం ప్రకారం, "ప్రభుత్వం మరియు పాలకులు తమ స్వలాభాల కోసం మాత్రమే మౌనం వహిస్తున్నారు. హిందూ సమాజ రక్షణపై స్పందన కనిపించడం లేదు," అని తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం స్పందించాలనే డిమాండ్ హిందూ సంఘాలు, ధర్మ పరిరక్షణ సంస్థలు "సమాజంలో నెపోటిజం, మతపరమైన అసమతౌల్యం పెరగకుండా తక్షణం మతమార్పిడి చట్టాన్ని ఆమోదించాలి" అని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి. ప్రస్తుతం ఈ అంశంపై రెండు రాష్ట్రాల ప్రభుత్వాల స్పందన కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు.

# టాప్-10 సంస్థల్లో తొమ్మిదింటి ఎం-క్యాప్ రూ.2.29 లక్షల కోట్లు రైజ్.. భారీగా ఎల్ఐసీకి బెనిఫిట్..!




గతవారం ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్ఈలోని టాప్-10 సంస్థల్లో తొమ్మిది సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.2,29,589.86 కోట్లు పెరిగింది. ఇందులో భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) భారీగా లబ్ధి పొందింది. గతవారం మార్కెట్లలో ర్యాలీ నేపథ్యంలో బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 685.68 పాయింట్లు, ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 223.85 పాయింట్లు వృద్ధి చెందాయి. భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.60,656.72 కోట్లు వృద్ధి చెంది రూ.6,23,202.02 కోట్లకు చేరుకున్నది. హెచ్డీఎఫ్సీ బ్యాంకు ఎం-క్యాప్ రూ.39,513.97 కోట్లు పుంజుకుని రూ.13,73,932.11 కోట్ల వద్ద నిలిచింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎం-క్యాప్ రూ.35,860.79 కోట్లు పెరిగి రూ.17,48,991.54 కోట్ల వద్ద ముగిసింది. భారతీ ఎయిర్ టెల్ ఎం-క్యాప్ రూ.32,657.06 పెరిగి రూ.9,26,725.90 కోట్ల వద్ద స్థిర పడింది. భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ) మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.20,482 కోట్ల వృద్ధితో 7,48,775.62 కోట్ల వద్ద నిలిచింది. ఐసీఐసీఐ బ్యాంకు మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.15,858.02 కోట్లు పుంజుకుని రూ.9,17,724.24 కోట్ల వద్ద ముగిసింది. హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) ఎం-క్యాప్ రూ.11,947.67 కోట్లు పెరిగి రూ.5,86,516.72 కోట్ల వద్ద స్థిర పడింది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) ఎం-క్యాప్ రూ.10,058.28 కోట్లు వృద్ధి చెంది రూ.15,46,207.79 కోట్లకు చేరుకున్నది. ఐటీసీ ఎం-క్యాప్ రూ.2,555 కోట్లు పెరిగి రూ.5,96,828.28 కోట్ల వద్ద ముగిసింది. మరోవైపు ఇన్ఫోసిస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.18,477.5 కోట్లు వృద్ధి చెంది రూ.7,71,674.33 కోట్లకు చేరింది. గతవారం ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్ఈ టాప్ సంస్థగా రిలయన్స్ ఇండస్ట్రీస్ మొదటి స్థానంలో కొనసాగింది. తర్వాత జాబితాలో టీసీఎస్, హెచ్డీఎఫ్సీ బ్యాంకు, భారతీ ఎయిర్ టెల్, ఐసీఐసీఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐటీసీ, హిందూస్థాన్ యూనీ లివర్ నిలిచాయి.

# నవంబర్ జీఎస్టీ వసూళ్లలో 8.5 శాతం వృద్ధి..!




దేశీయంగా జీఎస్టీ వసూళ్లు గణనీయంగా పెరిగాయి. నవంబర్ నెలలో రూ.1.82 లక్షల కోట్ల జీఎస్టీ వసూళ్లు రికార్డయ్యాయి. గతేడాది నవంబర్ నెలలో రూ.1.68 లక్షల కోట్లు వసూలు కాగా, ఈ ఏడాది 8.5 శాతం వృద్ధిరేటు నమోదైంది. ఈ ఏడాది అక్టోబర్ నెలలో జీఎస్టీ వసూళ్లు తొమ్మిది శాతం పెరిగి రూ.1.87 లక్షల కోట్లు నమోదు కాగా, ఈ ఏడాది అత్యధికంగా ఏప్రిల్ లో రూ.2.10 లక్షల కోట్ల జీఎస్టీ వసూలైంది. ఏప్రిల్ తర్వాత గరిష్టంగా జీఎస్టీ వసూలు కావడం నవంబర్ నెలలోనే ఫస్ట్ టైం. గత నెలలో వసూలైన రూ.1.82 లక్షల కోట్లలో సీజీఎస్టీ రూ.34,141 కోట్లు, ఎస్జీఎస్టీ రూ.42,047 కోట్లు, ఐజీఎస్టీ రూ.91,828 కోట్లు ఉన్నాయి. సెస్ ల రూపేణా రూ.13,253 కోట్ల వసూళ్లు జరిగాయని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ వెల్లడించింది. ఫెస్టివ్ సీజన్ కారణంగా గత నెలలో దేశీయ లావాదేవీలు 9.4 శాతం పెరిగి రూ.1.40 లక్షల కోట్ల జీఎస్టీ వసూలైంది. దిగుమతుల ద్వారా పన్ను వసూళ్లు ఆరు శాతం పెరిగి రూ.42,591 కోట్లకు చేరాయి. గతేడాదితో పోలిస్తే నవంబర్ లో రీఫండ్స్ 8.9 శాతం తగ్గి రూ.19,259 కోట్లకు పరిమితం అయ్యాయి. గతేడాది ఏప్రిల్ %-% నవంబర్ మధ్య కాలంలో రూ.11.81 లక్షల కోట్ల జీఎస్టీ వసూళ్లు నమోదు కాగా, ఈ ఏడాది రూ.12.90 లక్షల కోట్లకు పెరిగింది.

# కాంతార: చాప్టర్-1' మూవీ రివ్యూ




**నటీనటులు: రిషబ్ శెట్టి- రుక్మిణి వసంత్- గుల్షన్ దేవయ్య- జయరాం- ప్రకాష్ తుమినాడ్- షనీల్ గౌతమ్- ప్రమోద్ శెట్టి తదితరులు**

**సంగీతం: అజనీష్ లోక్ నాథ్**

**ఛాయాగ్రహణం: అరవింద్ కశ్యప్**

**నిర్మాత: విజయ్ కిరగందూర్**

రచన-దర్శకత్వం: రిషబ్ శెట్టి మూడేళ్ల ముందు 'కాంతార' అనే చిన్న కన్నడ సినిమా దేశవ్యాప్తంగా రేపిన సంచలనం అంతా ఇంతా కాదు. ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచుతూ బాక్సాఫీస్ దగ్గర అసాధారణ విజయాన్నందుకుంది. ఈ చిత్రంతో నటుడిగా.. దర్శకుడిగా రిషబ్ శెట్టి చూపించిన ప్రతిభకు అందరూ అబ్బురపడ్డారు. ఇప్పుడతను కాంతార ప్రపంచం నుంచి మరో సినిమాతో వచ్చాడు. అదే.. కాంతార చాప్టర్-1. ఈ రోజే భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం ఆ అంచనాలను ఏమేర అందుకుందో చూద్దాం పదండి.

## కథ:

వందల ఏళ్ల కిందట భాంగ్రా అనే రాజ్యానికి అధిపతి అయిన రాజు.. ఆ రాజ్యానికి సమీపంలో ఉండే అటవీ ప్రాంతంలోని కాంతారలో ఉన్న సంపదను అంతా చేజిక్కించుకోవాలని ప్రయత్నించి అంతమవుతాడు. అక్కడి నుంచి త్రుటిలో తప్పించుకున్న ఆ రాజు తనయుడు విజయేంద్ర (జయరాం) పెరిగి పెద్దవాడై రాజ్యపాలన చేసిన అనంతరం తన కొడుకు కులశేఖరుడికి (గుల్షన్ దేవయ్య) పట్టాభిషేకం చేస్తాడు. కానీ అతడికి పాలన చేతకాదు. కాంతారను నాశనం చేద్దామని ప్రయత్నించిన అక్కడి తెగకు నాయకుడైన బర్మే (రిషబ్ శెట్టి)తో తలపడి ఓడిపోతాడు. కానీ కాంతార మీద భాంగ్రా దాడి అంతటితో ఆగదు. వారి వల్ల కాంతార తెగే అంతమయ్యే పరిస్థితి తలెత్తుతుంది. ఈ అస్థిత్వ పోరాటంలో కాంతార వాళ్లు ఏం చేశారు.. ఈ తెగను బర్మే ఎలా ముందుకు నడిపించాడు.. భాంగ్రా రాజ్యంతో పోటీ పడి కాంతార తన ఉనికిని కాపాడుకుందా లేదా అన్నది మిగతా కథ.

## కథనం-విశ్లేషణ:

ఎప్పుడూ చూడని ఒక కథను తెరపైకి తీసుకొస్తే.. విజువల్స్ తో ఒక కొత్త ప్రపంచాన్ని ఆవిష్కరిస్తే.. నటనలో మునుపెన్నడూ ఓ కొత్త కోణాన్ని చూపిస్తే.. మనది కాని సినిమాను కూడా ప్రేక్షకులు ఎలా నెత్తిన పెట్టుకుంటారో.. ఎంత గొప్ప ఫలితాన్ని అందిస్తారో చెప్పడానికి 'కాంతార' ఉదాహరణ. దక్షిణాదిన ప్రాంతీయ చిత్రాల్లో దిగువన ఉండే కన్నడ సినిమా అయినా.. అందులో హీరోతో అస్సలు పరిచయం లేకపోయినా సరే.. 'కాంతార' అందించిన అద్భుత అనుభూతి ప్రేక్షకులను ఒక కొత్త లోకంలో విహరింపజేసింది. అలాంటి అనుభూతి తర్వాత సీక్వెల్ తో అంచనాలను అందుకోవడం అంత తేలిక కాదు. కానీ రిషబ్ శెట్టి సీక్వెల్ క్రేజ్ ను క్యాష్ చేసుకోవాలని అనుకోకుండా.. ప్రేక్షకులకు ఇంకా గొప్ప అనుభూతిని పంచాలనే ఉద్దేశంతో మరింత భారీతనం ఉన్న కథతో వచ్చాడు ఈసారి. ఆ భారీతనం ఒక దశ వరకు అనవసరపు ఆర్భాటంలా కనిపించినా.. రిషబ్ చెప్పాలనుకున్న కొత్త కథ కొంతమేర విసిగించినా.. 'కాంతార'కు బలంగా నిలిచిన డివైన్ ఎలిమెంట్లోకి అతను అడుగు పెట్టగానే మొత్తం మారిపోయింది. మరోసారి రిషబ్ నట విశ్వరూప దర్శనం అవుతుంటే తెరకు కళ్లప్పగించడం తప్ప ఇంకేమీ చేయలేం. ఒక్కసారి ఆ మాయా ప్రపంచంలోకి అడుగుపెట్టాక ప్రతి దృశ్యం అద్భుతంగానే అనిపిస్తుంది. విరామ సన్నివేశం నుంచి చివరి వరకు ఒక మ్యాజిక్ లాగా సాగే 'కాంతార: చాప్టర్-1'.. ప్రథమార్ధంలోని తప్పులన్నింటినీ మాఫీ చేసేస్తుంది. ప్రేక్షకులకు గొప్ప అనుభూతిని మిగులుస్తుంది. 'కాంతార: చాప్టర్-1' ట్రైలర్లో భారీతనం ఉన్నా.. కథ పరంగా ఏమంత నవ్యత కనిపించకపోవడం ప్రేక్షకుల్లో సినిమా మీద కొంతమేర అంచనాలను తగ్గించిన మాట వాస్తవం. నేపథ్యం భిన్నమైనదే అయినప్పటికీ.. ఒక మహారాణి.. ఒక అడవి మనిషి మధ్య సగటు ప్రేమకథ నేపథ్యంలో సాగే సగటు సినిమాలా కనిపించింది 'కాంతార: చాప్టర్-1'. మనం ఏదో ఆశిస్తే రిషబ్ ఇంకేదో చూపించడానికి ప్రయత్నించాడనే ఫీలింగ్ కలిగించింది ట్రైలర్. సినిమా కూడా ఒక దశ వరకు ప్రేక్షకులను ఒకింత నిరాశకు గురి చేస్తున్నానే

సాగుతుంది. ఇటువైపు ఒక రాజ్యం.. అటువైపు అడవిలో ఒక తెగ.. వీరి మధ్య ఆధిపత్య పోరాటం.. మరోవైపు రాణి-తెగ నాయకుడికి మధ్య ప్రేమ సన్నివేశాలతో సాధారణంగానే సాగిపోతుందీ చిత్రం. విజువల్స్ గొప్పగా అనిపించినా.. కథ పరంగా ఏమంత ఎగ్జైట్మెంట్ కలగదు. పైగా ఎక్కువగా కామెడీ ప్రధానంగా సన్నివేశాలు సాగడంతో 'కాంతార-2' నుంచి మనం కోరుకున్నది ఇదా అనే ఫీలింగ్ కలుగుతుంది. తొలి గంటలో 'కాంతార' మీద పెట్టుకున్న ఆశలన్నీ నీరుగారినట్లే అనిపిస్తుంది. కానీ విరామం దగ్గర 'కాంతార: చాప్టర్-1' అసలు సత్తా బయటికి వస్తుంది. కళ్లు చెదిరే యాక్షన్ ఘట్టంతో రిషబ్ విజువల్ మాయాజాలం మొదలవుతుంది. ఇక ద్వితీయార్ధంలోకి అడుగుపెట్టాక ప్రేక్షకులకు కళ్లార్పలేరు. కథలో కూడా అక్కడి నుంచే రక్తి కడుతుంది. అప్పటిదాకా కామెడీగా కనిపించే విలన్ పాత్ర సీరియస్ గా మారడం.. కాంతార మీదికి అతను దండెత్తి రావడంతో కథలో తీవ్రత పెరుగుతుంది. అప్పటిదాకా సాధారణంగా అనిపించే హీరో పాత్ర కూడా ఒక్కసారిగా పరిణామం చెందడం.. 'కాంతార'లో హైలైట్ అయిన ఎలిమెంట్ ఇందులోనూ కనిపించడంతో ప్రేక్షకులు గొప్ప అనుభూతికి గురవుతారు. ఇక చివరి వరకు 'కాంతార: చాప్టర్-1' ఇదే తీవ్రతతో సాగి ప్రేక్షకులను మరో లోకంలో విహరింపజేస్తుంది. అద్భుతంగా అనిపించే విజువల్స్.. కళ్లు చెదిరే ఎఫెక్ట్స్.. కథలో వచ్చే మలుపులు.. భారీతనంతో సాగే పతాక సన్నివేశాలు.. 'కాంతార: చాప్టర్-1'ను వేరే స్థాయిలో నిలబెడతాయి. ఇవన్నీ ఒకెత్తయితే.. ద్వితీయార్ధం మొత్తం అత్యద్భుతంగా సాగే రిషబ్ శెట్టి నటన మరో ఎత్తు. కేవలం తన పెర్ఫామెన్సుతోనే టికెట్ డబ్బులు గిట్టుబాటు అయిపోతాయి. ఇండియన్ సినిమా హిస్టరీలోనే ఇలాంటి నటన అరుదు అనిపించేలా సాగుతుంది తన పెర్ఫామెన్స్. ఒకే సమయంలో నటుడిగా.. దర్శకుడిగానూ అతను విశ్వరూపం చూపించాడు. ఈ మేలు కలయికే 'కాంతార: చాప్టర్-1'కు మేజర్ హైలైట్. ప్రథమార్ధంలో చోటు చేసుకున్న లోటుపాట్లన్నీ కూడా భర్తీ అయిపోయేలా ద్వితీయార్ధం ఉండడంతో అంతిమంగా 'కాంతార: చాప్టర్-1' ప్రేక్షకులకు మంచి అనుభూతిని మిగిలుస్తుంది. 'కాంతార: చాప్టర్-2' మీద మరిన్ని అంచనాలు రేకెత్తిస్తూ సినిమా ముగుస్తుంది.




## నటీనటులు:

'కాంతార' పతాక సన్నివేశాల్లో రిషబ్ శెట్టి నటన చూశాక దాన్ని మించి పెర్ఫామ్ చేయడం అసాధ్యం అనిపిస్తుంది. కానీ రిషబ్ అసాధ్యాన్ని సుసాధ్యం చేశాడు. మరింత అబ్బురపరిచే నటనతో కట్టి పడేశాడు. దేవుడు పూనినపుడు తన నటనను ఇంతకుముందు అనుభూతి చెందినా సరే.. ఈసారి మళ్లీ ఆశ్చర్యపోతాం. సెకండాఫ్ మొత్తం అతడి పెర్ఫామెన్స్ వేరే లెవెల్లో సాగింది. అడవిలో విశ్వరూపం చూపించే సన్నివేశం గురించైతే ఎంత చెప్పినా తక్కువే. పతాక సన్నివేశాల్లో కూడా రిషబ్ నటన సంచలన రీతిలో సాగింది. 'సప్తసాగరాలు దాటి' తర్వాత వరుసగా నిరాశపరుస్తున్న రుక్మిణి వసంత్ కు కెరీర్ లోనే ది బెస్ట్ గా నిలిచే పాత్ర దక్కింది. ఇటు అందం.. అటు అభినయంతో ఆమె ఆకట్టుకుంది. ఇప్పటిదాకా రుక్మిణిలో చూడని కోణాన్ని ఇందులో చూస్తాం. తన పాత్రలోని భిన్నకోణాలు ప్రేక్షకులను ఆశ్చర్యపరుస్తాయి. బాలీవుడ్ నటుడు గుల్షన్ దేవయ్య బాగానే చేసినా.. అతణ్ని సరిగా ఉపయోగించుకోలేదనిపిస్తుంది. తన పాత్ర ఇవ్వాల్సినంత ఇంపాక్ట్ ఇవ్వలేదు. వయసు మీద పడ్డ రాజు పాత్రలో జయరాం ఆకట్టుకున్నాడు. ప్రకాష్ తుమినాడ్.. మిగతా ఆర్టిస్టులందరూ బాగానే చేశారు.

## సాంకేతిక వర్గం:

సాంకేతికంగా 'కాంతార: చాప్టర్-1' అత్యున్నత స్థాయిలో సాగింది. ప్రతి టెక్నీషియన్ ది బెస్ట్ ఇచ్చారు. అజనీష్ లోక్ నాథ్ నేపథ్య సంగీతంలో విజృంభించాడు. ద్వితీయార్ధంలో సన్నివేశాలకు తగ్గట్లే తన ఆర్ఆర్ పతాక స్థాయిలో సాగింది. పాటలకు ఇందులో పెద్దగా ప్రాధాన్యం లేదు. నేపథ్య సంగీతం సినిమాను డ్రైవ్ చేయడంలో కీలక పాత్ర పోషించింది. అరవింద్ కశ్యప్ ఛాయాగ్రహణం అత్యున్నత స్థాయిలో సాగింది. ఆర్ట్ డిపార్ట్మెంట్ కృషి గురించి ఎంత చెప్పినా తక్కువ. హొంబలే ఫిలిమ్స్ ప్రొడక్షన్ వాల్యూస్ గొప్పగా ఉన్నాయి. ఇక తనకు సమకూరిన వనరులన్నింటినీ గొప్పగా ఉపయోగించుకుంటూ రైటర్ కమ్ డైరెక్టర్ రిషబ్ శెట్టి పడ్డ కష్టం గురించి ఎంత చెప్పినా తక్కువే. కథాకథనాల్లో.. సన్నివేశాల్లో కొంచెం గందరగోళం ఉండొచ్చు. ప్రథమార్ధంలో కాస్త బోర్ కొట్టించి ఉండొచ్చు. కానీ ఇలాంటి విభిన్నమైన కథను తెరపైకి తీసుకురావడంలో రిషబ్ పడ్డ కష్టాన్ని.. అతడి తపనను ఎంత కొనియాడినా తక్కువే. ప్రేక్షకులకు విజువల్స్ రూపంలో.. నటన పరంగా గొప్ప అనుభూతిని పంచడానికి అతను పెట్టిన ఎఫర్ట్ గొప్పది. కాబట్టే ప్రథమార్ధం బోర్ కొట్టించినా.. సినిమాలో లోపాలున్నా.. వాటిని మన్నించొచ్చు.

**చివరగా: కాంతార చాప్టర్-1..**

**మరో మాయా ప్రపంచం**

**రేటింగ్- 3/5**



# పరదా చాటున నడుము అందాలతో హైలెట్ అవుతున్న నభా నటేష్!

మరి ఇంతకీ ఆ బ్యూటీ ఎవరు అంటే.. ఇస్మార్ట్ బ్యూటీ నభా నటేష్.. కన్నడ సినిమాల ద్వారా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన నభా నటేష్..చాలామంది హీరోయిన్లు వెస్ట్రన్ డ్రెస్సుల్లో కంటే చీరలలో మరింత అందంగా కనిపిస్తారు. అలా చీర కట్టుకుంటే ఆ అందమే వేరు.. అయితే తాజాగా ఈ ముద్దుగుమ్మ కూడా చీర కట్టుకొని నడుము అందాలను హైలైట్ చేస్తూ కుర్రకారును మెస్మరైజ్ చేస్తోంది. మరి ఇంతకీ ఆ బ్యూటీ ఎవరు అంటే.. ఇస్మార్ట్ బ్యూటీ నభా నటేష్.. కన్నడ సినిమాల ద్వారా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన నభా నటేష్.. తెలుగులోకి 'నన్ను దోచుకుందువటే' అనే సినిమాతో అడుగుపెట్టింది. అయితే ఈ సినిమాలో హీరోయిన్ గా చేసినా అంత గుర్తింపు రాలేదు. కానీ పూరీ జగన్నాథ్ డైరెక్షన్లో వచ్చిన 'ఇస్మార్ట్ శంకర్' మూవీతో నభా నటేష్ కి టాలీవుడ్ లో గుర్తింపు లభించింది. అలా నభా నటేష్ తెలుగులో ఇస్మార్ట్ బ్యూటీగా సెటిల్ అయిపోయింది. ఇస్మార్ట్ శంకర్ సినిమా తర్వాత వరుసగా తెలుగు సినిమాల్లో అవకాశాలు వచ్చాయి. అయితే ఈ మధ్యకాలంలో ఈ హీరోయిన్ కి అవకాశాలు ఎక్కువ గా రావడం లేదు. దాంతో ఇండస్ట్రీలో బిజీ అయి చేతినిండా అవకాశాలు రావడం కోసం తన అందాలతో అటు ఫాలోవర్లని ఇటు దర్శక నిర్మాతలని ఆకట్టుకోవాలని చూస్తోంది. అందులో భాగంగానే.. సాంప్రదాయంగా చీర కట్టుకొని ఉన్న నభా నటేష్ ఈ చీరలో కూడా తన అందాలను ఒలకబోస్తూ చూసేవారికి చెమటలు పట్టిస్తోంది. నభా నటేష్ అందాలను అలా చీరలో చూసిన వాళ్లు పలు రకాల కామెంట్స్ పెడుతున్నారు. వింటేజ్ లుక్ లో పేస్టల్ గ్రీన్ కలర్ శారీ , క్రీం కలర్ బ్లౌజ్ వేసుకొని తన మేకోవర్ ను ఫుల్ ఫిల్ చేసింది. ఈ వింటేజ్ లుక్ లో నభా నటేష్ అదిరిపోతోంది. అంతేకాదు వింటేజ్ శారీ కి తగ్గట్టుగానే తన కట్టుబొట్టు ఉండడంతో చాలామంది ఫాలోవర్స్ సీనియర్ హీరోయిన్ల మాదిరి అద్భుతంగా ఉన్నావు అంటూ కామెంట్లు పెడుతున్నారు. ఈ హీరోయిన్ సినిమాల విషయానికి వస్తే..తెలుగులో సుధీర్ బాబు హీరోగా నటించిన నన్ను దోచుకుందువటే అనే సినిమాతో ఎంట్రీ ఇచ్చి.. రవిబాబు డైరెక్షన్లో వచ్చిన అదుగో, పూరి జగన్నాథ్ డైరెక్షన్లో రవితేజతోతో సోలో బతుకే సో బెటర్ వంటి సినిమాల్లో నటించింది.

## ఫంకీ' టీజర్.. విశ్వక్ మాస్ లో అనుదీప్ కితకితలు

టాలీవుడ్ యంగ్ హీరో, మాస్ కా దాస్ విశ్వక్ సేన్.. ఇప్పుడు ఫంకీ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్న విషయం తెలిసిందే టాలీవుడ్ యంగ్ హీరో, మాస్ కా దాస్ విశ్వక్ సేన్.. ఇప్పుడు ఫంకీ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. జాతిరత్నాలు, ప్రిన్స్ వంటి సినిమాలను తెరకెక్కించిన కేవీ అనుదీప్ దర్శకత్వం వహిస్తుండగా.. కోలీవుడ్ బ్యూటీ కాయదు లోహర్ మూవీలో హీరోయిన్ గా నటిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్న ఆ సినిమా షూటింగ్ ఇప్పుడు శరవేగంగా జరుగుతోంది. కామెడీ ఎంటర్టైనింగ్ చిత్రాలకు కేరాఫ్‌గా నిలిచిన అనుదీప్ డైరెక్షన్ లో విశ్వక్ సేన్.. సినిమా చేస్తుండడంతో ఆడియన్స్ మంచి అంచనాలు పెట్టుకున్నారు. బ్యాక్ గ్రౌండ్ ఏంటో తెలుసా? తాజాగా మేకర్స్ ఫంకీ టీజర్ ను రిలీజ్ చేయగా.. సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. అందరినీ ఆకట్టుకుని దూసుకుపోతోంది.. చిన్నప్పుడు అమ్మ చెప్పిన మాట వినలేదురా మను అంటూ ఫన్నీ డైలాగ్ తో టీజర్ స్టార్ట్ అయింది. ఆ తర్వాత విశ్వక్ ఎంట్రీ ఇచ్చారు. తాను చదువుకున్న స్కూల్ లోని ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ కనిపించారు.




Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559